అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :243 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 09 - మార్చి - 2026

## టీటీడీ కొనుగోళ్ల వ్యవస్థలో సంపూర్ణ ప్రక్షాళన - 'డిజిటల్ ప్లాట్‌ఫాం'తో కల్తీ, నాసిరకాలకు చెక్



సమీకృత డిజిటల్ ప్లాట్‌ఫాంను అభివృద్ధి చేసిన టీటీడీ

ఎక్కడా అవకతవకలకు తావులేకుండా నెయ్యి, దినుసుల కొనుగోళ్లు

ఇకపై ఏది కొనాలన్నా, విక్రయించాలన్నా ఈ ప్లాట్‌ఫాం ద్వారానే

అమరావతి : తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీ, నిత్యాన్నదానం కోసం వినియోగించే దినుసుల కొనుగోలు వ్యవస్థను టీటీడీ పూర్తిగా ప్రక్షాళించబోతోంది. గత ప్రభుత్వ హయాంలో వెలుగుచూసిన కల్తీ నెయ్యి, నాసిరకం దినుసుల కొనుగోళ్ల కుంభకోణం నేపథ్యంలో ఇకపై ఎక్కడా అవకతవకలకు తావులేకుండా, పూర్తి పారదర్శకంగా చేయాలని టీటీడీ నిర్ణయించింది. ఇందులో భాగంగా నాణ్యమైన సరకుల్ని సరైన ధరలకు కొనుగోలు చేసేందుకు ఒక సమీకృత డిజిటల్ ప్లాట్‌ఫాంను అభివృద్ధి చేసింది. సంవత్సరం పొడవునా టీటీడీకి ఏ రకం దినుసులు, అలాగే అవి ఎంత పరిమాణంలో కావాలి? ఎప్పుడు, ఎంత కొనాలి? ఎంత నిల్వ ఉంచుకోవాలనే పూర్తి మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించుకునేందుకు మిగతా..2లో

## సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు



సింగపూర్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఓ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి.

ఈ సంఘటన హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో శనివారం చోటుచేసుకుంది.

హైదరాబాద్, మార్చి 8: సింగపూర్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఓ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ సంఘటన హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో శనివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు మిగతా..2లో

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవేదన నన్ను కలచివేసింది



2

- డార్జిలింగ్ సంతాల్ సదస్సు నిర్వహణ తీరుపై పవన్ కల్యాణ్ స్పందన
- రాష్ట్రపతి ఆవేదన భరిత వ్యాఖ్యలు తనను బాధించాయన్న డిప్యూటీ సీఎం
- సొంత సదస్సుకే సంతాల్ ప్రజలు రాలేకపోవడం దురదృష్టకరం
- రాష్ట్రపతి పర్యటనను హుందాగా నిర్వహించడంలో అధికార యంత్రాంగం విఫలం

అమరావతి : పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన 'అంతర్జాతీయ సంతాల్ సదస్సు' నిర్వహణ తీరు,

## బదిలీపై వెళ్తున్న జిష్ణుదేవ్ వర్మతో

# సీఎం రేవంత్ భేటీ..

- మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీపై వెళ్తున్న జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.
- ఆదివారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు.



హైదరాబాద్, మార్చి 08: మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీపై వెళ్తున్న జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ.. 2024, జులై 27న తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే తాజాగా పలు రాష్ట్రాల గవర్నర్లను కేంద్రం బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ అయ్యారు.

## ఆకాశంలో సగం కాదు...

# నింగీ నేలా మీరే

### మహిళలకు నారా లోకేశ్ శుభాకాంక్షలు

- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్
- ఎన్టీఆర్ ఆస్తిహక్కు కల్పిస్తే చంద్రబాబు పొదుపు సంఘాలు తెచ్చారని వెల్లడి
- పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చాగంటి కోటేశ్వరరావు నియామకం
- ఆడపిల్లలా ఏడవొద్దు.. గాజులు తొడుక్కోలేదు వంటి మాటలు మాట్లాడటం తప్పే
- సినిమాల్లో మహిళలను కించపరిచేలా ఉంటే ఊరుకోనని హెచ్చరిక



2 లో

## రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదు



2

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనపై రాజకీయ రగడ
- ప్రోటోకాల్ ఉల్లంఘన లేదని స్పష్టం చేసిన సీఎం మమతా బెనర్జీ
- రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదని ఆరోపణ
- మమత రాజీనామా చేయాలని బీజేపీ నేతల డిమాండ్

## బ్లూ బుక్' నిబంధనలు

# పాటించలేదు

### బంగాల్ సర్కార్ కు కేంద్రం లేఖ

- రాష్ట్రపతి కార్యక్రమంలో ప్రోటోకాల్ లోపాలపై కేంద్రం తీవ్ర ఆక్షేపణ
- బ్లూ బుక్ నిబంధనలు ఉల్లంఘించారని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ
- సీఎం గైర్హాజరుపై రాష్ట్రపతి అసంతృప్తి



2 లో

ఢిల్లీ : బంగాల్‌లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరిగిన ప్రోటోకాల్ లోపాలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో లోపాలను కేంద్రం సీరియస్‌గా తీసుకుంది. ఏర్పాట్లపై వివాదం నెలకొనడంతో కేంద్ర ప్రభుత్వం బంగాల్ ప్రభుత్వాన్ని వివరణ కోరింది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం

## ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని

# అవమానించింది బంగాల్ సర్కార్

- గిరిజన సమాజానికి చెందిన ముఖ్యమైన కార్యక్రమాన్ని టీఎంసీ బహిష్కరించిందని అన్న ప్రధాని
- అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందు తీవ్రంగా అవమానించిందని ఆరోపణ



వివరాలు 2లో..

ఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ ఉల్లంఘనపై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పందించారు. దిల్లీలోని పలు ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందు బంగాల్ లోని టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రపతిని తీవ్రంగా అవమానించిందని ఆరోపించారు. ఒక్క ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని మండిపడ్డారు. గిరిజన సమాజానికి చెందిన ముఖ్యమైన కార్యక్రమాన్ని టీఎంసీ బహిష్కరించిందని అన్నారు. రాష్ట్రపతికి గౌరవం ఇవ్వడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. సంతాల్ గిరిజన సమాజానికి ఆ వేడుక ఎంతో ప్రాధాన్యం కలిగినదని, రాష్ట్రపతి ముర్ము కూడా గిరిజన సమాజం నుంచే వచ్చిన నాయకురాలని గుర్తుచేశారు. గిరిజనుల సంక్షేమం పట్ల ఆమెకు ప్రత్యేక శ్రద్ధ ఉందని

## రైతు సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉంది



2

- రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.
- రైతు సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

మెదక్, మార్చి 8: రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈరోజు(ఆదివారం)మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్, రైతుల వసతి గృహాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ. 1.50000 కోట్లు కేటాయించారని ప్రస్తావించారు.

## త్వరలోనే తెలంగాణలో

# ఉచిత స్కూటీలు

- విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ
- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను తీర్చడంతో పాటు, వారిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తరపున ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. మిగతా..2లో

## ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో

# మహిళా సంక్షేమానికి పెద్ద పీట

నేర్పు.. ఓర్పు.. విజయం.. మహిళల సొంతమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలగా పని చేస్తూ మహిళలు విజయాలు సాధిస్తున్నారన్నారు.



2 లో

హైదరాబాద్, మార్చి 08: నేర్పు.. ఓర్పు.. విజయం.. మహిళల సొంతమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలగా పని చేస్తూ మహిళలు విజయాలు సాధిస్తున్నారన్నారు. ఆదివారం నాడు బంజారాహిల్స్‌లోని కుమురం భీం ఆదివాసి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సీతక్క ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలను ఈ సందర్భంగా వారు ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సెర్ప్ కుటుంబ సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించు కున్నామన్నారు. ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సి ంహతోపాటు వైద్య ఆరోగ్య శాఖకు ఆమె ధన్యవాదాలు చెప్పారు.

మొదటి పేజి తరువాయి

## బదిలీపై వెళ్తున్న జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ భేటీ..

ఇక జిష్ణుదేవ్ వర్మతో జరిగిన భేటీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు. మరోవైపు బదిలీపై వెళ్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఇప్పటికే వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక తెలంగాణ గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నారు. మరికొద్ది రోజుల్లో ఆయన రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆనంద్ బోస్.. తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని కేంద్రం నియమించింది. అయితే ఆకస్మాత్తుగా గవర్నర్ పదవికి రాజీనామా చేయడంపై ఆనంద్ బోస్ వివరణ ఇవ్వకపోవడం గమనార్హం. అదీకాక.. కేరళకు చెందిన ఆనంద్ బోస్.. తన ఓటును స్వరాష్ట్రం నుంచి పశ్చిమబెంగాల్ మార్చుకోవడం గమనార్హం. మరికొద్ది నెలల్లో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ.. గవర్నర్ పదవికి ఆనంద్ బోస్ రాజీనామా హాట్ టాపిక్‌గా మారింది.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవేదన నన్ను కలచివేసింది

అక్కడ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎదురైన పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ద్రౌపది ముర్ము, అక్కడి పరిస్థితులపై చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని, అవి తనను తీవ్ర ఆందోళనకు గురిచేశాయని పవన్ పేర్కొన్నారు. సంతాల్ సామాజిక వర్గం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఒక సదస్సును నిర్వహించినప్పుడు, అందులో ఆ వర్గానికి దక్కాల్సిన గౌరవం, ప్రాధాన్యత కచ్చితంగా ఉండాలని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఎవరి కోసమైతే ఈ సదస్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారో, ఆ సంతాల్ కమ్యూనిటీకి చెందిన సభ్యులే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తడం అత్యంత విచారకరమని ఆయన అన్నారు. ఇలాంటి సాంస్కృతిక సమావేశాలు అందరినీ కలుపుకుపోయేలా, సున్నితత్వంతో కూడిన పరిపాలనా ప్రణాళికతో జరగాలని హితవు పలికారు. ముఖ్యంగా భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదన్నారు. భారతదేశ అస్తిత్వంలో, మన దేశ ఖ్యాతిలో గిరిజన సమాజాలు అంతర్భాగమని పవన్ కల్యాణ్ కొనియాడారు. వారి సంస్కృతి, సంప్రదాయాలు, వారి గళానికి ఎల్లప్పుడూ నిజాయతీతో కూడిన గౌరవం లభించాలన్నారు. గిరిజనుల మనోభావాలను దెబ్బతీసేలా, రాజ్యాంగ అధిపతికి అసౌకర్యం కలిగించేలా జరిగిన ఈ సంఘటన దురదృష్టకరమని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగకుండా పాలకులు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## బ్లూ బుక్‘ నిబంధనలు పాటించలేదు

5 గంటలలోగా సమాధానం ఇవ్వాలని కేంద్ర హోం శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది. బంగాల్ ముఖ్య కార్యదర్శికి కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాసిన లేఖలో రాష్ట్రపతి ముర్ము పర్యటన సమయంలో భద్రత, ప్రోటోకాల్, వేదిక ఏర్పాట్లు, మార్గ ఏర్పాట్లలో జరిగిన ఉల్లంఘనలపై పూర్తి వివరణ కోరారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, వారి కుటుంబ సభ్యుల భద్రతకు సంబంధించిన నియమాలు వివరించే గోప్య పత్రం అయిన బ్లూ బుక్ నిబంధనలు పాటించలేదని కేంద్రం అభిప్రాయపడింది.

రాష్ట్రపతి అసంతృప్తి

సిలిగుడి సమీపంలోని బాగ్‌డోగ్రా విమానాశ్రయం వద్ద శనివారం జరిగిన గిరిజన సమాజ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్నారు. అయితే ఆ కార్యక్రమానికి తక్కువ సంఖ్యలో ప్రజలు హాజరుకావడం, ఏర్పాట్లు సరిగా లేకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్యక్రమం వేదికను ముందుగా నిర్ణయించిన బిధన్నగర్ నుంచి గోషాయిపుర్ ప్రాంతానికి మార్చడం సరైన నిర్ణయం కాదని ప్రశ్నించారు. “కార్యక్రమం బిధన్నగర్‌లో జరిగి ఉంటే మరింత మంది పాల్గొనేవారు. అక్కడ విస్తారమైన స్థలం ఉంది. కానీ ఎందుకు అక్కడ అనుమతి ఇవ్వలేదో నాకు తెలియదు. ఇక్కడికి ప్రజలు రావడం కష్టంగా ఉంది“ అని ఆమె వ్యాఖ్యానించారు. అలాగే తన పర్యటన సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాష్ట్ర మంత్రులు ఎవరూ హాజరు కాకపోవడాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. “మమతా బెనర్జీ నా చిన్న చెల్లెల్లాంటివారు. నేను కూడా బంగాల్ కూతురినే. ఆమె ఎందుకు రాలేదో తెలియదు. కానీ అది పెద్ద విషయం కాదు. మీ అందరూ సంతోషంగా ఉండాలి“ అని రాష్ట్రపతి అన్నారు.

## త్వరలోనే తెలంగాణలో ఉచిత స్కూటీలు

ఎన్నికల హామీ మేరకు... త్వరలోనే ఈ ఉచిత స్కూటీల పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు, గృహలక్ష్మి పథకం ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇవ్వడం ద్వారా వారి విద్యకు, స్వావలంబనకూ మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు కాలుష్య విముక్తి

నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు మరో భారీ నిర్ణయాన్ని సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో కాలుష్యమే పెద్ద అడ్డంకిగా మారిందని, ఇది నాన్ లివింగ్ సిటీగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. డిసెంబర్ 9వ తేదీలోపు నగరంలో డీజిల్ బస్సులు కనిపించవని, ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులన్నింటినీ జిల్లాలకు తరలిస్తామని తెలిపారు. నగర ప్రజల కోసం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామన్నారు. అంతేకాకుండా, నగరంలో తిరిగే పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామని చెప్పారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే ‘జీరో ట్యాక్స్‘ విధిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను వెలుపలికి తరలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట: సీతక్క

మహిళలకంటూ ఒకరోజు ఉండాలని ఐక్యరాజ్యసమితి 1975లో గుర్తించిందని గుర్తు చేశారు. ఇంతకు ముందు ఒక సోషలిస్టు జర్మనీ నాయకురాలు క్లారా జేట్కిన్ మహిళల సమస్యల మీద పోరాటాలు చేశారని వివరించారు. కర్మాగారాల్లో మహిళలకు వేతనాలు స్వల్పంగా ఉండేవన్నారు. కనీసం ఓటు హక్కు కూడా మహిళలకు లేదని చెప్పారు. కానీ మహిళలు పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకున్నారని వివరించారు. అవకాశం ఇస్తే అంతరిక్షంలోకి వెళ్తారని మహిళలు నిరూపించారన్నారు. కుటుంబాలు, పంట పొలాల నుంచి అంతరిక్షం వరకూ అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. పంట పొలాల్లో 80 శాతం పని మహిళలే చేస్తారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో పని చేస్తున్నామన్నారు. వినూత్న వ్యాపారాలతో ఆర్థికంగా ఎదుగుతున్న మహిళా సంఘాలను ఈ రోజు సన్మానించుకున్నామని చెప్పారు. వారు తెలంగాణ మహిళా సమాజానికి ఆదర్శప్రాయులని తెలిపారు. మహిళలు అందరి గురించి ఆలోచిస్తారు.. కానీ తమ గురించి ఆలోచించే సమయం వారికి దొరకదన్నారు. అందుకే మహిళలకు ఆరోగ్యంగా పని చేసే శక్తి ఉండేందుకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఆడ పిల్లలు ఉన్నారని గుర్తు చేశారు. అందుకే వారికి ఆడవారి ఇబ్బందులు తెలుసునన్నారు. కాబట్టి మనకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. లోన్ బీమాతోపాటు ప్రమాద బీమాతో వారికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా లోన్‌లు ఇప్పించి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు.

## రైతు సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉంది

ఆరోగ్యవంతమైన సమాజం తయారు కావాలంటే సేంద్రీయ వ్యవసాయం కొనసాగించాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయంతోనే ఆరోగ్య దేశం సాకారమవుతుందని తెలిపారు. దేశంలో 60 కోట్ల మంది రైతులు ఉండగా.. రాష్ట్రంలో 60 లక్షల మంది ఉన్నారని ప్రస్తావించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు

చెందిన ఎస్క్యూ 519 విమానం శనివారం ఉదయం 155 మంది ప్రయాణీకులతో సింగపూర్ వెళ్లడానికి సిద్ధమైంది. ఉదయం 10.55 గంటలకు విమానం టేకాఫ్ కావాల్సి ఉంది. ప్రయాణీకులు బోర్డింగ్ గేట్ వద్ద విమానం ఎక్కడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి సమయంలో విమానంలో బాంబులు ఉన్నాయంటూ గుర్తు తెలియని వ్యక్తి ఎయిర్‌పోర్టు భద్రతాధికారులకు ఈ మెయిల్ పంపాడు. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. విమానాన్ని ఎయిర్ సైడ్ అధికారులు ఇసోలేషన్‌కు తరలించి తనిఖీలు చేశారు. అయితే, ఎలాంటి బాంబులు విమానంలో దొరకలేదు. దాదాపు 13 గంటల తర్వాత విమానం సింగపూర్ బయలుదేరింది. ఈ సంఘటనపై జీహెచ్ఏఎల్ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### కొద్దిరోజుల క్రితం కూడా..

ఫిబ్రవరి 14వ తేదీన సింగపూర్ - హైదరాబాద్ విమానానికి ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. సదరు విమానాన్ని సురక్షితంగా ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యేలా చర్యలు చేపట్టారు. ప్రయాణికులను దింపిన అనంతరం.. ఆ విమానాన్ని ఖాళీ టెర్మినల్ వద్దకు తరలించి తనిఖీలు చేపట్టారు. విమానంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాకపోవడంతో.. ప్రయాణికులతో పాటు ఎయిర్ పోర్ట్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఆకాశంలో సగం కాదు... నింగీ నేలా మీరే

మొదటి పేజి తరువాయి

అమరావతి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా మహిళల త్యాగాలను, శక్తిని కొనిడుతూ ఓ ఆసక్తికరమైన సందేశాన్ని విడుదల చేశారు. “అమ్మా.. నీవు ఆకాశంలో సగం కాదమ్మా.. నింగీ నేలా నీవే. ఈ సృష్టి మీది.. మా జన్మ మీది“ అంటూ మహిళల ప్రాధాన్యతను లోకేశ్ గొప్పగా వర్ణించారు. అమ్మ, భార్య, సోదరి, కుమార్తె, పిన్ని, మరదలు ఇలా ప్రతి రూపంలోనూ మనల్ని కంటికి రెప్పలా కాపాడే మాతృమూర్తులందరికీ వందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా తన కుటుంబం, పార్టీ మహిళల కోసం చేసిన కృషిని లోకేశ్ గుర్తుచేశారు. మహిళలను గౌరవించాలనే నైతిక విలువలను తన తల్లి చిన్నప్పుడే నేర్పించారని, దివంగత ఎన్టీఆర్ ఆడపడుచులకు ఆస్తిహక్కు కల్పిస్తే.. తన తండ్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం ‘స్త్రీ శక్తి‘,



‘తల్లికి వందనం‘ వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా నిలుస్తోందని, ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. భావితరాల్లో మహిళల పట్ల గౌరవం పెంచేందుకు విద్యావ్యవస్థలో కీలక మార్పులు చేశామని లోకేశ్ వెల్లడించారు. నైతిక విలువల సలహాదారుగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును నియమించి, వారి సూచనలతో పాఠ్యాంశాల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. పాఠ్యపుస్తకాల్లో స్త్రీ, పురుషులను సమానంగా చూపే చిత్రాలనే ముద్రించామన్నారు. సమాజంలో తరచూ వినిపించే “ఆడపిల్లలా ఏడవొద్దు“, “గాజులు తొడుక్కోలేదు“, “చీర గాజులు పంపిస్తా“ వంటి మాటలు ఎవరు మాట్లాడినా తప్పేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే సినిమాలు, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరిచే భాష, సన్నివేశాలు ఉండకూడదని తాను పోరాడుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళామూర్తుల సహనానికి, శక్తికి లోకేశ్ పాదాభివందనం చేశారు.

## మహిళలదే నవ్యాంధ్ర భవిష్యత్తు- ఉమెన్స్ డే వేళ మహిళలకు సీఎం చంద్రబాబు సహా మంత్రుల శుభాకాంక్షలు

మొదటి పేజి తరువాయి

మహిళా సాధికారత ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోందని, మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం-2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా కింద వితంతు పింఛన్లు వంటి పథకాలను మహిళల కోసమే అమలు చేస్తున్నామని గుర్తు చేశారు.

మహిళలదే నవ్యాంధ్ర భవిష్యత్తు- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ‘అంతర్జాతీయ మహిళా దినోత్సవం‘

ఇటీవలే మెగా డీఎస్సీ ద్వారా 7,955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, అలాగే 993 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే లక్ష మంది మహిళలను మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దామని సీఎం తెలిపారు. మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించేందుకు కేంద్రంతో కలిసి ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టామని, మహిళల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చంద్రబాబు వివరించారు. పోస్ట్ ద్వారా లోకేశ్ శుభాకాంక్షలు : మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా మహిళామూర్తుల శక్తికి, సహనానికి వేనవేల వందనాలు తెలుపుతూ ఒక పోస్ట్ పెట్టారు. “అమ్మా! నీవు ఆకాశంలో సగం కాదమ్మా! నింగీ నేలా నీవేనమ్మా! ఈ సృష్టి మీది. మా జన్మ మీది. అమ్మమ్మ, నాన్నమ్మ, అక్కా, చెల్లి, భార్య, అత్త రూపంలో మనల్ని కంటికి రెప్పలా కాచే మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు. మహిళల్ని గౌరవించాలనే నైతిక విలువలను నా తల్లి ఉగ్గుపాలతోనే నేర్పింది. మా తాత తెలుగింటి ఆడపడుచులకు అన్నే ఆస్తి హక్కును ఇచ్చారు. నా తండ్రి మహిళా సాధికారతకు స్వయంశక్తి సంఘాలను ప్రారంభించారు. ‘ఆడపిల్లలా ఏడవొద్దు, గాజులు తొడుక్కోలేదు, చీర-గాజులు పంపిస్తా‘ వంటి మాటలు ఎవరు మాట్లాడినా అది తప్పు అని నేను గట్టిగా చెబుతాను. సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరిచే భాష, సన్నివేశాలు ఉండకూడదని నేను పోరాడుతున్నాను. అన్ని రంగాల్లో దూసుకుపోతోన్న మహిళామూర్తుల శక్తికి నా వేనవేల వందనాలు.“ అంటూ పోస్ట్ చేశారు. మహిళల పక్షపాతి ప్రభుత్వం : హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి సంధ్యారాణి కూడా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారత కోసం ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని అనిత చెప్పారు. డ్వాక్రా సంఘాలు సీఎం చంద్రబాబు మానస పుత్రికలని, వాటి ద్వారా ప్రతి ఇంటా ఒక మహిళ ఆర్థికంగా ఎదుగుతూ పారిశ్రామికవేత్తగా మారాలన్నదే సీఎం లక్ష్యమని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. గిరిజన మహిళా రైతులను, ముఖ్యంగా కాఫీ తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆమె వివరించారు. “సమాజ ప్రగతిలో మహిళల పాత్ర అద్భుతమైన మార్పునకు నాంది. కానీ, ఈ రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ లాంటివి ఎన్నో ఉన్నాయి. చాలా మంది మహిళల్లో ‘వచ్చిన తర్వాత చూసుకుందాంలే, ఇప్పుడెందుకులే‘ అనే నిర్లక్ష్యం కనిపిస్తోంది. వాళ్ల ఆరోగ్యం గురించి ఆలోచించడం మర్చిపోయి తీవ్రమైన వ్యాధులకు గురవుతున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం నిలుస్తుంది. మీ ఆరోగ్యం గురించి మీరు దృష్టి పెట్టండి. మీకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ‘తన ఆరోగ్యమే మహాభాగ్యం‘ అనే స్లోగన్‌తో ప్రతి మహిళా ముందుకు వెళ్లాలి.“ - వంగలపూడి అనిత, హోంమంత్రి. “మహిళలందరూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని కోరుకుంటున్నా. నాడు ఎన్టీఆర్ ఆస్తిలో హక్కు ఇస్తే, నేడు చంద్రబాబు సమాజంలో, కుటుంబంలో మహిళలకు గౌరవం ఇచ్చారు. ‘సూపర్ సిక్స్‘ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాలు 50 కోట్ల మైలురాయిని చేరుకోవడం విశేషం.

## టీటీడీ కొనుగోళ్ల వ్యవస్థలో సంపూర్ణ ప్రక్షాళన – ‘డిజిటల్ ప్లాట్‌ఫాం‘తో కల్తీ, నాసిరకాలకు చెక్

మొదటి పేజి తరువాయి

ఈ డిజిటల్ ప్లాట్‌ఫాం క్రియాశీలంగా మారనుంది. ట్రేడర్ల రిజిస్ట్రేషన్, వెండర్ నుంచి బిల్లుల చెల్లింపులు, నాణ్యత తనిఖీల వరకూ ప్రతి ప్రక్రియనూ ఈ ప్లాట్‌ఫాంనే ఉపయోగించనున్నారు. వస్త్రాలు, తలనీలాలు, టీటీడీ విక్రయించే వస్తువులకు సైతం ఈ-ఆక్షన్ ప్లాట్‌ఫాంగానూ దీన్నే వాడుతారు. వస్తువులు, సేవలతోపాటు ఇకపై టీటీడీ ఏది కొనాలన్నా, విక్రయించాలన్నా ఈ ప్లాట్‌ఫాం ద్వారానే జరుగుతాయి. సప్లై చైన్ మేనేజ్‌మెంట్, పాలనా వ్యవస్థ, దినుసుల ట్రేసబులిటీకి పూర్తి జవాబుదారీతనాన్ని కల్పించేందుకు ఈ డిజిటల్ ప్లాట్‌ఫాం కీలకంగా మారనుంది. 97 రకాల దినుసులు కొనుగోలు : టీటీడీ ప్రస్తుతం దాదాపుగా 97 రకాల దినుసులు కొనుగోలు చేస్తుంది. వాటిలో నెయ్యి లాంటి నిత్యావసర దినుసులు సుమారు 27-30 వరకు ఉంటాయి. టీటీడీ బడ్జెట్‌లో ఏటా దినుసుల కొనుగోళ్ల కోసమే రూ.700 కోట్ల వరకు ఖర్చు చేస్తోంది. ఇంతవరకు టీటీడీకి సమీకృత ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ అనేది లేదు. టెండర్లు పిలిచేందుకు ఏపీటీఎస్‌ను వాడుకున్నప్పటికీ సరఫరాదారులతో నాణ్యత ప్రమాణాల్ని నిర్దేశించడం, చెల్లింపులు, ఒప్పందాలు 80% పనులు పత్రాల ద్వారానే జరుగుతున్నాయి. డమ్మీ కంపెనీనా, నిజమైన కంపెనీనా : అయితే టీటీడీ తీసుకొచ్చిన కొత్త డిజిటల్ ప్లాట్‌ఫాంలో ఇకపై మొత్తం ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. టీటీడీ టెండర్లలో పాల్గొనాలనుకునే వ్యాపారులు, ఉత్పత్తిదారులు వారి కంపెనీల పేర్లను ముందే ఈ ప్లాట్‌ఫాంలో నమోదు చేసుకోవాలి. అంతేగాకుండా నిర్దేశించిన పత్రాలన్నీ అందులో అప్‌లోడ్ చేయాలి. అది తయారీదారా వ్యాపార సంస్థా డమ్మీ కంపెనీనా, నిజమైన కంపెనీనా ఎలాంటి దినుసులను సరఫరా చేస్తుంది పన్నులు చెల్లిస్తోందా కేసులేమైనా ఉన్నాయా చట్టపరమైన నిబంధనలు పాటిస్తోందా వంటి వివరాలన్నీ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ డిజిటల్ ప్లాట్‌ఫాం తనిఖీ చేస్తుంది. ఈ క్రమంలో తప్పుడు వివరాలు అప్‌లోడ్ చేస్తే మాత్రం రిజిస్ట్రేషన్‌ను తిరస్కరిస్తుంది. చివరికి డిజిటల్ ప్లాట్‌ఫాంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక టీటీడీ కమిటీలు రంగంలోకి దిగుతాయి. ఆయా కంపెనీలు, సంస్థలకు వద్దకు వెళ్లి ప్రత్యక్ష తనిఖీ చేపడతాయి. ఆ కంపెనీలు నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాయా వాటికి అంత సామర్థ్యం ఉందా ఏమైన అంతర్గత వ్యవస్థలున్నాయా వంటివన్నీ తనిఖీ చేసి కమిటీల పరిశీలనలో గమనించిన అంశాలనూ డిజిటల్ ప్లాట్‌ఫాంలో నమోదు చేస్తారు. ఈ ప్లాట్‌ఫాం రాష్ట్రప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ నిబంధనలకు లోబడే పనిచేస్తుంది. అయితే ఇది టీటీడీ అవసరాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కస్టమైజ్డ్ ప్లాట్‌ఫాం. కంపెనీకి డిజిటల్ ట్యాగ్ : ఈ డిటిటల్ ప్లాట్ ఫాంతో మార్కెట్‌లో ఏ సరకుల ధరలు ఎంతున్నాయో తెలుస్తుంది. దీంతో సరఫరాదారులు సరైన ధరలే కోట్ చేశారా లేదా అన్నది సులభంగా సరిచూసుకోవచ్చు. సంవత్సరానికి సరిపడా బడ్జెట్



కేటాయింపులు, కొనుగోళ్ల వ్యూహం మరింత కచ్చితత్వంతో చేసే వీలుంటుంది. సేకరణ వ్యూహానికి అనుగుణంగా కోల్డ్‌చైన్ మేనేజ్‌మెంట్, సప్లై చైన్ లాజిస్టిక్స్, గోదాములు వంటివి టీటీడీ అభివృద్ధి చేస్తుంది. గడువులోగా బిల్లులు చెల్లింపు : ప్రస్తుతం వివిధ వస్తువులు సరఫరా చేసినవారికి బిల్లుల చెల్లించే క్రమంలో జాప్యం కావటం వల్ల కొన్నిసార్లు సప్లై చైన్ దెబ్బతింటోంది. కానీ ఇప్పటినుంచి ఈఆర్‌పీలో బిల్లు ఎప్పుడు రెయిజ్ చేశారు ఎక్కడ పెండింగ్‌లో ఉంది లాంటి వివరాలన్నీ ఈ-ఆఫీసులా రియల్‌టైమ్‌లో టీటీడీకి తెలుస్తుంది. దీంతో గడువులోగా బిల్లులు చెల్లించడం సాధ్యమవుతుంది. ఇలా కొత్త పోర్టల్‌లో అన్ని పనులు సైతం ఏఐ సాంకేతికత ఆధారంగానే ఉంటాయి. దీన్ని రేడియంట్ ఇన్ఫోనైట్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ రూపొందించింది.

## ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని అవమానించింది బంగాల్ సర్కార్

మొదటి పేజి తరువాయి


తెలిపారు. “దేశం అంతా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో, రాష్ట్రపతికి తగిన గౌరవం ఇవ్వకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇది కేవలం ఒక వ్యక్తికి జరిగిన అవమానం మాత్రమే కాదు, దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విలువలకు జరిగిన అవమానం“ అని ప్రధాని అన్నారు. ఇక మహిళా సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లక్షపతి దీదీ కార్యక్రమాన్ని ప్రధాని ప్రస్తావించారు. కొన్ని సంవత్సరాల క్రితం మూడు కోట్ల మహిళలను లక్షపతి దీదీలుగా తీర్చిదిద్దుతామని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అప్పట్లో చాలామంది దీనిని రాజకీయ హామీగా తీసుకున్నారని, అయితే ఇప్పుడు ఆ లక్ష్యాన్ని సాధించామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా మూడు కోట్లకు పైగా మహిళలు లక్షపతి దీదీలుగా ఎదిగారని మోదీ తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడుతున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అపారమని, సమాజాన్ని ముందుకు నడిపించడంలో వారు కీలక శక్తిగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలు దేశానికి కొత్త శక్తిని అందిస్తూ అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దిల్లీ అభివృద్ధిపై కూడా ప్రధాని మాట్లాడారు. ఏడాది క్రితం దిల్లీ ప్రజలు కొత్త ఆశలు, సంకల్పంతో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పటి నిర్ణయం ఫలితంగా రాజధానిలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. దిల్లీలో రూ.33,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. అలాగే కొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. నగర రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే మెట్రో విస్తరణ పనులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై కూడా ప్రధాని విమర్శలు చేశారు. గత దశాబ్దంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రాజెక్టులు ఫైళ్లలోనే నిలిచిపోయాయని ఆరోపించారు. ఆప్ ప్రభుత్వాన్ని ఆపద ప్రభుత్వంగా పేర్కొంటూ, ప్రజల సమస్యల కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు. “దిల్లీకి ఏడాది క్రితం వచ్చిన ఆపద నుంచి విముక్తి చాలా అవసరం. ఆ ప్రభుత్వం లేకపోతే మెట్రో ఫేజ్-4 ప్రాజెక్టు చాలా ముందే పూర్తయ్యేది. కానీ గత ప్రభుత్వం పనులు చేయకుండా సాకులు చెప్పడానికే పరిమితమైంది“ అని మోదీ విమర్శించారు. ప్రస్తుతం దిల్లీలో అభివృద్ధి పనులు మిషన్ మోడ్‌లో జరుగుతున్నాయని తెలిపారు. యమునా నది శుభ్రత కోసం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంతో లక్షల వాహనాలు నగరంలోకి రావాల్సిన అవసరం తగ్గిందని వివరించారు. మెట్రో విస్తరణతో తూర్పు, ఈశాన్య దిల్లీ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగవుతుందని ప్రధాని తెలిపారు. అలాగే గాజియాబాద్, నోయిడా, ఫరీదాబాద్, గురుగ్రామ్ వంటి ఎన్సీఆర్ నగరాలకు ప్రయాణం సులభతరం అవుతుందని చెప్పారు.

## రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : బంగాల్‌లో రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన వివాదం రాజకీయంగా మరింత వేడెక్కింది. రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కార్యక్రమ నిర్వహణలో ఏమైనా లోపాలు ఉంటే వాటికి ప్రైవేట్ నిర్వాహకులు, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె అన్నారు. అయితే పర్యటనలో అవమానం జరిగిందని ఆరోపిస్తూ బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రోటోకాల్ ఉల్లంఘన లేదన్న మమత కోల్ కతాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడిన మమతా బెనర్జీ, రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని చెప్పారు. దేశంలో రాష్ట్రపతి పదవికి, రాజ్యాంగానికి తాము ఎప్పుడూ గౌరవం ఇస్తామని తెలిపారు. అలాగే కార్యక్రమానికి సంబంధించిన అన్ని వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయలేదని ఆమె ఆరోపించారు. ప్రైవేట్ నిర్వాహకులు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో చెత్త సమస్య, గ్రీన్ రూమ్ లోపాలు, మహిళల కోసం



సరైన టాయిలెట్లు లేకపోవడం వంటి సమస్యలు ఉంటే వాటికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించదని స్పష్టం చేశారు.

ప్రధాని ఫోటో చూపించిన మమత

ఈ సందర్భంగా మమతా బెనర్జీ ఒక ఫోటోను చూపిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఆ ఫోటోలో ప్రధాని నరేంద్ర మోదీ కూర్చుని ఉండగా రాష్ట్రపతి నిలబడి ఉన్నారని ఆమె పేర్కొన్నారు. “మేం రాష్ట్రపతిని అవమానించే సంస్కృతి కలిగినవారు కాదు. రాష్ట్రపతిని అవమానించే సంస్కృతి బీజేపీదే“ అని ఆమె వ్యాఖ్యానించారు. తాము ఎప్పుడూ రాజ్యాంగాన్ని తల్లిగా భావిస్తామని కూడా ఆమె అన్నారు. ఈ వివాదాన్ని రాజకీయంగా మలుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలుచేయాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.

సీఎం రాజీనామా చేయాలన్న బీజేపీ

ఇక ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్ము మాట్లాడుతూ, రాష్ట్రపతిని అవమానించినందుకు ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ సమాజ గౌరవాన్ని కాపాడాలంటే సీఎం పదవి నుంచి తప్పుకోవాలని ఆయన అన్నారు. కేవలం క్షమాపణ చెప్పడం సరిపోదని కూడా వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి బంగాల్‌ను వ్యక్తిగత రాజ్యంలా పాలిస్తున్నారని, బాద్‌షాలా వ్యవహరిస్తున్నారని కూడా ఆయన విమర్శించారు.

టీఎంసీపై మరోసారి విమర్శలు

బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ కూడా ఈ అంశంపై స్పందించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరిగిన ఘటనను అవమానకరమైన వ్యవహారంగా ఆయన పేర్కొన్నారు. సంతాలి అంతర్జాతీయ సదస్సుకు మొదట నిర్ణయించిన ప్రాంగణానికి అనుమతి ఇవ్వకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రపతి పట్ల ఈ విధమైన ప్రవర్తన ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. ఆదివాసీ సమాజానికి చెందిన తొలి మహిళా రాష్ట్రపతిపై జరిగిన ఈ ఘటన దేశాన్ని బాధించిందని పేర్కొన్నారు. అలాగే ప్రతిపక్ష నాయకులు కూడా ఈ అంశంపై మౌనం పాటిస్తున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఎంకేస్టాలిన్ వంటి నేతలు స్పందించాలని ఆయన కోరారు. మొత్తంగా రాష్ట్రపతి పర్యటనపై బంగాల్‌లో రాజకీయ

# మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### టీఆర్పి పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సరపు శ్రీనివాస్ గుప్తా



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో ఉన్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని టీఆర్పి పార్టీ సోషల్ మీడియా వికారాబాద్ జిల్లా కన్వీనర్ సరపు శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆదివారం టిఆర్పి పార్టీ సోషల్ మీడియా వికారాబాద్ జిల్లా కన్వీనర్ సరపు శ్రీనివాస్ గుప్తా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని విజేత ప్రతినిధితో మాట్లాడుతూ, స్త్రీ లేనిదే జననం లేదని కొనియాడారు. మహిళలు ఇంటికి పరిమితం కాకుండా పురుషులతో సమానంగా ఆయా రంగాలలో దూసుకుపోవాలని హితవు పలికారు. సమాజంలో మహిళల శ్రమ, త్యాగం, వారి గొప్పతనం మరువలేనిదని అన్నారు. మహిళా తల్లిగా, సోదరిగా, భార్యగా కుటుంబానికి వెన్నముకగా నిలుస్తుందని అన్నారు. విద్య, వైద్యం, వ్యాపారం, అంతరిక్షం, రాజకీయం ఇలా అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### 16వ వార్డులో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని 16వ వార్డు కౌన్సిలర్ మున్నూరు పుష్పలత శ్రీకాంత్ అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం 16వ వార్డు అవగాహన కల్పించాలని కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 16వ వార్డు కౌన్సిలర్ మున్నూరు పుష్పలత శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయవద్దని కోరారు. చెత్తను రోడ్ల పైన వేస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయి అని అన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని అన్నారు. ప్రజలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాల బారిన పడే అవకాశాలు ఉండవని అన్నారు. 16వ వార్డు లో మున్సిపల్ జెసిబి తో రైల్వే ప్రహరీ గోడ వద్ద ఉన్న మట్టి రోడ్డును మునిసిపల్ సిబ్బందితో శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మున్నూరు శ్రీకాంత్, 16వ వార్డుకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ములకలపల్లి గ్రామ ఉపసర్పంచ్ నీల రాజు కురుమ..



**విజేత:మొగుళ్ళపల్లి :** యత్ర నార్యాస్తు పూజ్యతే రమన్తే తత్ర దేవతా: అంటే ఎక్కడ స్త్రీలు గౌరవించ బడే చోటో, అక్కడ దేవతలు నివసిస్తారు అని అర్థం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ములకలపల్లిలో నీలా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నీలా ట్రస్ట్ చైర్మన్ మరియు గ్రామ ఉపసర్పంచ్ నీల రాజు కురుమ ఆధ్వర్యంలో గ్రామంలో మహిళ ఉద్యోగులు, మరియు ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానం చేయడం జరిగినది. మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ.. మహిళా సాధికారదే లక్ష్యంగా ముందుకు వెళుతున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక పురోగతిని సాధించి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని విశ్వావ్యాహితం చేయాలని ఆకాంక్షిస్తూ..!! మహిళలు అన్ని రంగాల్లో పురోగమించాలని కోరుకుంటూ..!! మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీమతి గాదం శ్రీవాణి అగ్రికల్చర్ ఏఈఓ భవాని మ మరియు వార్డ్ సభ్యులు దూడం మాధవి, వెన్నం శ్రీనివాస్, పాడుగుల శివకృష్ణ, ఇనుగాలా అనిల్, బండారు సారమ్మా, పశునూటి వనిత, గాదం సునీత, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యం, ప్రేమానురాగాలకు ప్రతీకలైనా మహిళా మూర్థులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్




**విజేత:మొగుళ్ళపల్లి :** శ్లో!! యత్ర నార్యాస్తూ పూజ్యంతే రమంతే తత్ర దేవత :! యాత్రయితేస్తూ న పూజ్యంతే సర్వస్త్ర త్రా ఫలా:కియా:!! ఎచ్చట స్త్రీలు పూజింపబడుతారో అచ్చట దేవతలు ప్రీతి చెందుతారని, ఎచ్చట వారు గౌరవింపబడరో అచ్చట చేసే కార్యక్రమాలు అన్ని వృధాయే అవుతాయాని వేదాలు చెబుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన స్త్రీ మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటిని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ..అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో దూసుకోపోతున్న మహిళా మూర్థులకు అభినందనలు తెలిపారు. నేడు అన్ని రంగాల్లో పురోగతి, స్వయం సమృద్ధి సాధిస్తూ..సమాజం అభివృద్ధికి తొడ్పాటును అందిస్తూ..స్వయం సాధికారత దిశగా సమాజం పునరంకితానికి పట్టుదలతో శ్రమిస్తున్న మహిళామనులందరికీ మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ ఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం నగరంలోని వీడోస్ కాలనీ లో ఉన్న తెలంగాణ ఎన్జీవోస్ (టీఎన్ జి ఓ స్ ) ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేతలు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జ్యోతి ప్రజ్వలన:**

కార్యక్రమాన్నిఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి,స్థానిక కార్పోరేటర్ మిక్కిలినేనిమంజుల, సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, టీజీఈజెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదేన శ్రీనివాస్ ట్రెజరర్ వలపు వెంకన్న,రాష్ట్ర కార్యదర్శి జైపాల్, యర్రా రమేష్ శ్రీకాంత్ మహిళా విభాగం నాయకులు లలిత కుమారి, రాధికా రెడ్డి, విజయ, మృదుల,సుబ్బమ్మ లావణ్య, శ్రావణి, పద్మ, రాంబాయి సంఘం ముఖ్య నేతలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

**మహిళా శక్తికి గుర్తింపు:**

సమాజ అభివృద్ధిలో మరియు పరిపాలనలో మహిళా ఉద్యోగులు పోషిస్తున్న కీలక పాత్రను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. కార్యాలయాల్లో మహిళలకు ఎదురవుతున్న సవాళ్లు మరియు వారి హక్కుల గురించి చర్చించారు.

**సాంస్కృతిక ప్రదర్శనలు:**

వేడుకల్లో భాగంగా మహిళా ఉద్యోగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**సన్మానాలు:**

వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను సంఘం నేతలు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. మేయర్ నీరజ మాట్లాడుతూ, మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, పని ప్రదేశాల్లో వారికి మరింత భద్రత మరియు సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకలో టీఎన్ జి ఓ స్ మహిళా విభాగం ప్రతినిధులు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాప్రా లో కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో భారీగా అక్రమ నిర్మాణాలు

### అక్రమ నిర్మాణదారులను కాపాడుతున్న కాప్రా టౌన్ ప్లానింగ్ యంత్రాంగం....

### ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి....

### పత్రికలలో వచ్చిన వార్తలను పెడచేవునా పెట్టిన టౌన్ ప్లానింగ్ యంత్రాంగం....

**విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ లో ని ఎల్లారెడ్డి గూడ శాలివాహన ఎంక్లివ్ నియర్ జనప్రియ రోడ్ షిరిడి నగర్ లో గల సర్వే నంబర్ 658 (గ్రా), 661(గ్రా), 684(గ్రా)ల లో నిబంధనలు పాటించకుండా జి ప్లస్ త్రీ పెంట్ హౌస్ కాంగ్రెస్ నాయకుల కనుసన్న ల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నయి. కాంగ్రెస్ నాయకులు ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పేదలను బలి చేస్తూ నిబంధనలను పాటించకుండా అక్రమ నిర్మాణదారులను కాపాడే ప్రయత్నం కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్నారు. పెద్ద ఎత్తున కమర్షియల్ నిర్మాణం మరియు రేకుల భారీ షటర్ల నిర్మాణం చేస్తున్న ఈ అనుమతులు లేని నిర్మాణాలపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోకుండా కొంతమంది పేద మధ్యతరగతి ఇండ్లను కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేస్తూ పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారు. అని సామాన్య మధ్యతరగతి ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. ఇలాంటి నిబంధనలు లేని నిర్మాణాలపై పత్రికలలో వచ్చిన వార్తలను టౌన్ ప్లానింగ్ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. అలాంటి కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు




మధ్యతరగతి ప్రజల ఇండ్లను మాత్రం ఎందుకు సీజ్ చేస్తున్నారు. అని కాప్ర ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. నిబంధనలు లేని నిర్మాణాలపై ఆ ఏరియా చైర్మన్ లకు సమాచారం ఇచ్చినా వారి పనితీరు పారదర్శకంగా లేకుండా పోయింది. అలాంటి అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. చైర్మన్ లను ఇందుకు సంబంధించి సమాధానం అడిగినప్పుడు. ఇందులో మా ప్రయత్నం మేము చేసాము ఇకపై పూర్తి అధికారం పై అధికారి చేతిలో ఉన్నాయి. అందువల్లనే ఆలస్యం అవుతుంది. అని చైన్ మేన్లు సమాధానం చెబుతున్నారు.ఇంతకుముందు భారీ ఎత్తున కొన్ని నిబంధనలు లేని నిర్మాణాలని సీజ్ చేశారు. మరి అనుమతులు లేని భారీ కమర్షియల్ మరియు భారీ రేకుల షట్టర్లు నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కాప్రా మున్సిపల్ ప్రజలు అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కాప్రా వంపుగూడ రోడ్డు




శనివారం మార్కెట్ రోడ్డులో పెంట్ హౌస్ గ్రౌండ్ నిర్మాణం, కాప్రా ఓల్డ్ విలేజ్ రోడ్లో పాత ఇంటి నీ కమర్షియల్ గా షట్టర్ల నిర్మాణం మరియు పద్మశాలి టౌన్షిప్ లోని గ్రౌండ్ ప్లస్ త్రీ ఫ్లోర్ మరియు చక్రిపురం నాగార్జున నగర్ కాలనీలోని జి ప్లస్ త్రీ ఈ అక్రమ నిర్మాణాలపై ఇకనైనా కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు పైన పేర్కొన్న నిర్మాణాలపై ఇంతకుముందు కొన్ని సీజ్ చేసిన తరహాలో పై వాటిపై కూడా విచారణ చేపట్టి చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మహిళలకు, ఆడపిల్లలకు సమాన హక్కులు మరియు స్త్రీ హింస లేని నవ సమాజాన్ని నిర్మిద్దాం









### సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారత రాణి

### ఎయిడ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**విజేత ఖమ్మం ప్రతినిధి :** మహిళలు ఆడపిల్లలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు లభించేలా స్త్రీ హింసకు తావులేని నవ సమాజాన్ని నిర్మించడానికి మనమందరం పాటుపడాలని జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ గుంటుపల్లి భారత రాణి పిలుపునిచ్చారు. ఎయిడ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ కళాశాల బాలికల హాస్టల్ ఎన్ఎస్పి క్యాంపు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో సమాన అవకాశాలను పొందాలంటే ఒక్క విద్య ద్వారానే అది లభిస్తుందని అన్నారు. నవభారత నిర్మాణంలో మహిళలు, ఆడపిల్లలు కీలక పాత్ర పోషించబోతున్నారని, వారు అన్ని రంగాల్లో రాణిస్తూ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు. సమయపాలన, స్వీయ క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించి భారతావనికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. మరో అతిధి వీరభద్రమ్మ అర్బన్ సిడిపిఓ మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా వివిధ రకాల పథకాలతో బాలల మహిళల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. కౌమార దశలో ప్రేమ, ఆకర్షణలకు లోను కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిరంతర సాధన చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆత్మగౌరవంతో జీవించేలా కళాశాల స్థాయి నుంచి వ్యక్తిత్వ నిర్మాణం జరగాలని సూచించారు. భరోసా ఎస్సై షాహినా మాట్లాడుతూ 16 నుంచి 24 సంవత్సరాల వయసులోని మన యొక్క భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని, మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మనల్ని మనం ఆత్మ పరిశీలన చేసుకుని జీవితంలో స్థిరపడేలా ప్రణాళికలు రచించుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాలను మరియు వివాహానికి ముందే చదువుకు తగిన అర్హత కలిగిన ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. తద్వారా గృహహింస, స్త్రీ హింస ను అరికట్ట వచ్చని సూచించారు. ఎయిడ్ సేవా సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ లింగ సమానత్వం అనేది ఇంటి నుంచి ప్రారంభం కావాలని అన్నారు బాలబాలికలను సమానంగా చూడడం సమాన విద్యా అవకాశాలను కల్పించడం ఆడపిల్లలకు ఇష్టమైన రంగంలో ఎదిగేలా ప్రోత్సహించడం ద్వారా స్త్రీ సాధికారిక సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. తమ సంస్థ ద్వారా బాలలు మహిళల యొక్క సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ సంవత్సరం మహిళలు మరియు బాలికల హక్కులు న్యాయం కొరకై చర్య అను నినాదంతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ**

జిల్లా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యువతలు సామాజిక మాధ్యమాలు సెల్ ఫోన్, ఇంటర్నెట్ అంటూ కాలయాపన చేయకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని కెరియర్ కు ఎటువంటి ఒడిదొడుకులు లేకుండా సాఫీగా జీవితంలో స్థిరపడే విధంగా వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులుకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, సమ సమాజ స్థాపనకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం హాస్టల్స్ లో అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం నిర్వహించే వసతి గృహాల్లో చదివిన విద్యార్థులు మంచి వ్యక్తిత్వ నిర్మాణంతో విజయం సాధించాలని ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. విదేశీ ఉన్నత విద్యకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా అతిధులందరినీ శాలువా, బొకేలతో సత్కరించారు ప్రత్యేకంగా హాస్టల్ నందు వంట చేస్తున్న మహిళలను కూడా శాలువా మరియు బొకేలతో అతిధులందరి చేతులమీదగా సత్కరించడం జరిగింది. **అనంతరం యువతులకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.**

ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సేవా సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు, కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, వాణి హరి ప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, వార్డెన్ సిహెచ్.నాగమణి, టీం సభ్యులు రాందాస్ రవిచంద్ర , మిత్ర, ఏఎన్ఎం సౌజన్య మరియు హాస్టల్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# నైతిక విలువలు, కట్టుబాట్లకు విలువనిస్తు సమాజానికి, అన్యాయం కలగ కుండా ఉన్నరోజే నిజమైన ఉమన్స్ డే

### హాజిరా సదఫ్, ఖమ్మం.

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** స్త్రీ అంటే మూర్తీభవించిన సహనం, స్త్రీ అంటే ప్రేమకు ప్రతీక, స్త్రీ అంటే త్యాగానికి ప్రతిరూపం, స్త్రీ అంటే ప్రపంచం, స్రీ అంటే విశ్వం, స్త్రీ అంటే సర్వం, స్త్రీ లేనిది జగమే లేదు. స్త్రీ లేనిది జీవితమే లేదు, స్త్రీ లేనిది మనిషేలేదు. ఓ గురువుకు, ఓ వైద్యుడికి, ఒక ఇంజనీరుకు, సమాజంలో మార్పు తెచ్చే నాయకుడికి జన్మనిచ్చేది స్త్రీ అటువంటి స్త్రీలపై ఆక్రందనలు, అవేదనలు, అత్యాచారాలు హింస, దౌర్జన్యాలకు గురికాకుండా ఉన్నా జానెడు జాగా లేదు. ప్రతి క్షణం కొన్ని వేల ప్రాణాలు ఏదో ఒక హింసకు గర్రై కాల గర్భంలో కలసిపోతున్నాయి ఇది ప్రతి రోజూ జరిగే వ్యవహరమే. ఈ వార్తలకు మనం అలవాటు పడి పోయాము. రోజులు ఎవరి కోసం ఆగవు. జరిగే నేరాలూ ఆగవు. అదుపు చేసేవారే లేకపోతే ఎలా ఆగుతాయి గాయాలు ఉన్నా ఎన్ని బాధలు అనుభవించినా అన్నింటిని విస్మరించి




మళ్ళీ వేడుకలు జరుపుకుంటునే ఉంటాము.మొదటగా 1911 లో దీన్ని ఆంతర్జాతీయ ఉద్యోగ మహిళా దినోత్సంవంగా జరుపుకోగా 1914 నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా పరిగణించడం జరిగింది.మానవ ప్రపంచంలో పురుషులకు సమభాగమైన స్త్రీ స్థానాన్ని ఆదరించడంలో యావత్ ప్రపంచం ఘోరంగా విఫలమైంది. ఒకనాడు స్త్రీని నిర్థాక్షిణ్యంగా అణిచివేయడం జరిగితే నేడు ఆమెను విచ్చలవిడిగా వ్యవహరించే పరిస్థితులకు వదిలివేయడం జరిగింది. ఇవి రెండు కూడా అతివాదాలే. ఈ గందరగోళాల మధ్య స్త్రీ జాతి తీవ్రమైన నష్టానికి లోనయింది. వారి హక్కులు సరిసమానమే కాని బాధ్యతలు మాత్రమే వేరు అని గ్రహించాలి అదునికతకు అలవాటుపడిన స్త్రీలు నేడు కుటుంబం అనే వ్యవస్థను గుదిబండగా, తమ ప్రగతికి అవరోధంగా చూస్తున్నారు. ఏ బాదరబందీ లేని ప్రకృతి విరుద్ధమైన సంభంధాలపై మొగ్గుచూపుతున్నారు. స్త్రీని అర్థికంగా అభివృద్ధి పథంవైపు నడిపిస్తామని అభివృద్ధి పేరట కొందరిని విశ్వసుందరిగా, అందాల బామలుగా చూపిస్తూ దైవం మానవ జాతికి ప్రసాదించిన స్త్రీ అనే సంపదను ప్రదర్శనకు పెట్టి వ్యాపారం సాగిస్తున్నారు. సమాజంలో స్త్రీపురుష సమానత్వం సాకుతో, స్వేచ్ఛ పేరట స్త్రీలు ఎంతగా మోస పోతున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. లివింగ్ రిలేషన్ యువతులను ఎంతటి దుర్భరస్థితుల్లోకి నెట్టేస్తుందో మనం చూస్తున్నాము. పుట్టబోయే బిడ్డకు తండ్రి ఎవరో తేల్చుకోలేని సంస్కతిని చూసి చంకలు గుద్దుకుంటున్నాము లివింగ్ రిలేషన్ ముదిరి గే సంస్కృతి వచ్చింది. ఆడాళ్ళు ఆడళ్లతో, మగాళ్లు మగాళ్లతో లైంగిక వాంచ తీర్చుకోవడం కూడా చట్టబద్ధతైకూర్చుంది గడ్డం గీసుకునే బ్లేడు మొదలు బాడి స్ప్రే దాక ప్రచారం కోసం అడవాళ్లను అర్ధ నగ్నంగా చూపించి సోమ్ము చేసుకుంటున్నారు. ఎ ప్రకటన చూసిన ప్రచర చిత్రం చూసిన ఆడాళ్ల అస్తిత్వాన్ని దెబ్బతీసేలానే ఉన్నాయి స్వేచ్ఛ పేరుతు రెచ్చగొట్టే దుస్తులు , ఫ్యాషన్ షోలు, యువతీ , యువకులు విచ్చలవిడి కలియిక వల్ల కలిగే అనర్థాలు ఇప్పుడు మనం చవిచూస్తున్నాము. ఆదునికతకు గుర్తింపుగా భావిస్తు విధ్యార్థి దశ నుండే కళాశాలల్లో దీన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ రంగంలో ఉన్న మహిళలు చెడు అలవాట్లకు బానిసై అనుకున్న రంగంలో రాణించలేక ఆత్మహత్యలే పరిష్కారంగా జీవితాలకు ముగింపు పలుకుతున్నారు ఈ మహిళా దినోత్సవం స్త్రీల సామాజిక సమస్యలపై ఉద్యమించాలి. పెరుగుతున్న అశ్లీలతను నియంత్రించేందుకు. దాన్ని ప్రోత్సహించే సాధనాలకు కూడా అభివృద్ధి చెందనీయకుండా ఆపివేయాలి స్త్రీల రక్షణ కోసం ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పరుస్తున్నామని చెప్పి తమ బాధ్యత అక్కడితో అయిపోయిందనే అధికారులు ధోరణి సరయినది కాదు. రక్షణ చట్టాలను సరిచేయవలసిన బాధ్యత కూడా ఎంతో ఉందని మరువరాదు. స్త్రీలను అశ్లీలంగా చూపించేవారికి వ్యతిరేకంగా నినాదాలు. అవసరమైతే ఉద్యమాలు చేయాలి. ఎవరో వస్తారు. ఏదో చేస్తారు అంటే సరిపోదు మనలోనే చైతన్యం రావాలి. ఒక నిర్భయ, ఇంకో ఆసిఫా, మరో దీశ, అయేషా ఇలా మరెందరో స్త్రీలు బలి కాకుండా మనమే కాపాడుకోవాలి. స్త్రీ తన అందచందాలను ప్రదర్శించకుండా తన సంప్రదాయాల్ని నైతిక విలువలు, కట్టుబాట్లకు విలువనిస్తు తన వల్ల తన కుటుంబానికి, సమాజానికి, తన లాంటి మరో స్త్రీకి అన్యాయం కలగ కుండా ఉన్నరోజే నిజమైన ఉమన్స్ డే

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ వైనాల ధనలక్ష్మి - రమేష్..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మేదరమెట్ల గ్రామ సర్పంచ్ వైనల ధనలక్ష్మి -రమేష్ మేదరమట్ల గ్రామ మహిళలకు మరియు మొగుళ్ళపల్లి మండల మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజేత న్యూస్ ద్వారా శు భాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఒక మహిళ అమ్మ ప్రస్థానం నుండి అర్ధాంగిగా అంటే భార్య స్థానం వరకు మోయలేనంత మోస్తుంది

**ఒక స్త్రీ భార్యగా ఈ ప్రపంచ సృష్టికి మూలం మహిళ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే అది ఒక వేడుక కాదు అది మన అందరి బాధ్యతగా భావించుదాం ఒక మహిళా అమ్మగా లాలిస్తుంది అక్కగా బాధ్యత తెలియజేస్తుంది చెల్లిగా ఆప్యాయత అనురాగం పంచుతూ అందరినీ ఆదరిస్తుంది మన సమాజంలో మహిళల పాత్ర కీలక మనీ మహిళలు పురుషులతోపాటు సమానంగా రాణించాలని ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు.

## బ్రోచర్ లాంచ్ చేసిన బాణాల లక్ష్మణ్




**విజేత ఖమ్మం ప్రతినిధి :** వినోద్ కరాటే అకాడమీ నిర్వాహకులు సి ఎచ్ వినోద్ కుమార్ నిర్వహిస్తున్న తెలంగాణ ఏపీ ఇంటర్ స్టేట్ లెవెల్ సోడోకాన్ కరాటే 2026 పోటీలను ఈనెల 15వ తారీఖున ఎంబి గార్డెన్స్ నందు నిర్వహిస్తున్నారు. దానికి సంబంధించిన బ్రోచెర్ ను సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ లాంచింగ్ చేశారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ తారీఖున పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న స్టేట్ లెవెల్ పోటీలను ఆదరించి వాటిని జయప్రదం చేయవలసిందిగా కోరుకున్నారు వినోద్ ఎన్నో సంవత్సరాలుగా ఈ కరాటే పోటీలు నిర్వహిస్తూ విద్యార్థిని,విద్యార్థులలో కరాటే పట్ల ఆకర్షితులయ్యేలా, కరాటే ఆవశ్యకతను దాని లాభ నష్టాలను వివరిస్తూ అనేక స్కూల్ నందు పాఠాలు నిర్వహిస్తున్నారని అన్నారు. వినోద్ నిర్వహించే పోటీలకు ప్రజాదరణ ఉంటుందని అతను పడుతున్న శ్రమకు తగ్గ ప్రతి ఫలం లభించాలని అన్నారు.

## మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్..
ఉపసర్పంచ్ హిమబిందు కోటేశ్వరరావు..





**విజేత:మొగుళ్ళపల్లి :** మొగుళ్ళపల్లి గ్రామ మహిళలకు మరియు మండల మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మొగుళ్ల పల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ -రవీందర్ మరియు ఉప సర్పంచ్ హిమ బిందు కోటేశ్వరరావు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని విజేత న్యూస్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ, స్త్రీ లేనిదే జననం లేదని కొనియాడారు. మహిళలు ఇంటికి పరిమితం కాకుండా పురుషులతో సమానంగా ఆయా రంగాలలో దూసుకుపోవాలని హితవు పలికారు. సమాజంలో మహిళల శ్రమ, త్యాగం, వారి గొప్పతనం మరువలేనిదని అన్నారు. మహిళా తల్లిగా, సోదరిగా, భార్యగా కుటుంబానికి వెన్నముకగా నిలుస్తుందని అన్నారు. విద్య, వైద్యం, వ్యాపారం, అంతరిక్షం, రాజకీయం ఇలా అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను చాటి ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గణపురం సర్పంచ్ దంపతులు



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన మాదాసు అర్జున్ గౌడ్ పద్మ దంపతుల కుమార్తె దివ్య, జీవన్ వివాహ వేడుకల్లో ఆదివారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన దంపతులు సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వారి వెంటకసిరెడ్డి వెంకటరమణారెడ్డి,రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘనంగా సన్మానం....



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ మరియు ఉప సర్పంచ్ హిమ బిందు -కోటేశ్వరరావు. మొగుళ్ళ పల్లి గ్రామపంచాయితీ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళాలను శాలువలతో ఘనంగా సత్కరించారు అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. సర్పంచ్ ఉపసర్పంచ్ లు మాట్లాడుతూ స్త్రీ లేనిది సృష్టి లేదని మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు రానిస్తున్నారని మునుముందు మరెన్నో విజయాలు సాదించాలి అని అన్నారు. ఈ కార్య క్రమంలో మహిళలు వార్డు సభ్యులు ఆశ వర్కర్లు , ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**విజేత, ఇబ్రహీంపట్నం :-** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారతకు గుర్తింపుగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు వెంకటేష్, నోయల్ రాజు, సత్యనారాయణ, సైదయ్యలు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ సిబ్బందితో పాటు జీఎంఆర్ సంస్థకు చెందిన మహిళా సిబ్బందిని శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావడం ఆనందదాయకమని తెలిపారు. మహిళలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బంది శోభ, శ్రావణి, శారద, అఖిల, పూజిత, అనుష, రజనీ, కావేరి, పద్మజ, భాను రేఖ, కృష్ణవేణి, శిల్ప, భార్గవి, స్వప్న లు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది,జీఎంఆర్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.



## మహిళలకు సమాన హక్కులు, సమాన న్యాయం పనిచేసే ప్రతిచోట ఉండాలి









**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీజీవో భవన్ నందు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈజెఏసి సెక్రటరీ జనరల్, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి పి సుధారాణి టి జి ఓ మహిళా కార్యదర్శి అధ్యక్షత వహించి ,కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రకటించిన హక్కులు, న్యాయం, కార్యాచరణ, అందరు మహిళలు మరియు బాలికల కోసం అనే థీమ్‌తో పాటు, అంతర్జాతీయంగా "గివ్ టూ గెయిన్ " అనే ప్రచారంతో మహిళా సాధికారతకు కొత్త అర్థాన్ని ఇవ్వాలన్నారు. ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ, కేవలం వేడుకలు జరుపుకోవడమే కాకుండా, మహిళలకు సమాన వేతనం, విద్య మరియు రక్షణ కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని, మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల మాట్లాడుతూనేటి మహిళా దినోత్సవం కేవలం ఒక రోజు కార్యక్రమం కాకుండా, ప్రతి మహిళా తన హక్కుల కోసం, న్యాయం కోసం నిరంతరం పోరాడే స్ఫూర్తినిచ్చే రోజు మహిళా దినోత్సవం అభిప్రాయపడ్డారు. జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కార్యాలయాలలో కూడా మహిళలకు సమానా హక్కులు కల్పించాలని జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో సగభాగాన్ని కలిగి ఉన్నారని అభిప్రాయపడ్డారు, కార్యక్రమం అనంతరం మహిళా అధికారులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది, అనంతరం మహిళా దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తరువాత సత్య సాయి మహిళ వృద్ధాశ్రయంలో మహిళలకు పండ్ల పంపిణీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏలూరి శ్రీనివాసరావు తో నిర్వహించటం జరిగింది. భోజనం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో అధిక సంఖ్యలో మహిళా అధికారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగరవెంకటేశ్వరరావు కార్యదర్శి మోదుగు వేలాద్రి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ కోశాధికారి సూరంపల్లి రాంబాబు టీజీవో మహిళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్ విజయ కుమారి, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ నవీన జ్యోతి, మహిళ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి అనిత, డాక్టర్ డి సుజాత, లెక్చరర్ సంఘం అధ్యక్షురాలు ప్రమీల, చంద్రకళ, రాధా, లలిత, అగ్రికల్చర్ ఆఫీసర్స్ అరుణకుమారి, అరుణ జ్యోతి , తార, ట్రెజరీ గెజిటెడ్ అధికారులు మంజుల, శారద, లావణ్య, రమ, నిర్మల, సాజిద, కవిత, వీ.రమా, లలిత, విజయలక్ష్మి, షహీన్, నాగమణి, శిరీష, నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ ,డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. పుల్లయ్య మున్సిపల్ సంఘ అధ్యక్షులు సుధాకర్, భాస్కర్ మోదుగు వెంకటేశ్వర్లు, మల్లయ్య, కృష్ణార్జునరావ్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ డ్యూటీ పోలీసులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ

**విజేత, హైదరాబాద్ బ్యూరో :** ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, రోడ్డు ప్రమాదాల సమయంలో తక్షణ అత్యవసర సహాయం అందించేందుకు మల్కాజిగిరి పరిధిలోని తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులకు ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు ఆదివారం ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై నిరంతరం పర్యవేక్షణ నిర్వహించే మొబైల్ డ్యూటీ అధికారులు ప్రమాద స్థలానికి ముందుగా చేరుకునే అవకాశం ఉండటంతో, ఇకపై వారు తమ పట్రోలింగ్ వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లను వెంట తీసుకెళ్తారని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వారికి సంఘటనా స్థలంలోనే తక్షణ ప్రథమ చికిత్స అందించడానికి ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. అనంతరం గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించే వరకు ఈ ప్రథమ చికిత్స వారి ప్రాణాలను కాపాడటంలో, పరిస్థితిని స్థిరపరచడంలో కీలకంగా సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించడంతో పాటు ప్రజల భద్రత పట్ల ట్రాఫిక్ పోలీసుల బాధ్యతను మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన తెలిపారు.



## సత్తుపల్లి డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**విజేత సత్తుపల్లి :** దేశ ప్రగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి మహిళ శక్తికి ప్రతిరూపమని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఆడబిడ్డలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఎలాంటి కష్టాలు వచ్చినా వాటిని అధిగమించి విజయాలను సాధించే ధైర్యం మహిళల్లో ఉందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్తుపల్లి సీడీపీఓ మెహ్రున్నీసా బేగం మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళలేనని, నేటి కాలంలో మహిళలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారని అన్నారు. మహిళా శక్తి ప్రపంచానికి తెలిసేలా ప్రతి మహిళ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అత్యధిక ఈపీకే సాధించిన మహిళా ఉద్యోగులను డిపో మేనేజర్ ఘనంగా సన్మానించారు. అలాగే లాయల్ ప్యాసింజర్స్ విభాగంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్న ముగ్గురు మహిళా ప్రయాణికులను మెమెంటోలు అందజేసి సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ మహిళా సిబ్బంది నృత్య ప్రదర్శనలు చేసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, సీడీపీఓ మెహ్రున్నీసా బేగం, అసిస్టెంట్ మేనేజర్ పి. ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్. సాహితి, వెల్ఫేర్ బోర్డు సభ్యులు పద్మావతి, సైదిరెడ్డి, డిపో సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పిడిసిల్ల గ్రామ సర్పంచ్ నైన కంటి మమత- ప్రభాకర్ రెడ్డి..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల గ్రామ సర్పంచ్ నైనకంటి మమత- ప్రభాకర్ రెడ్డి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పిడిసిల్ల గ్రామ మహిళలకు మరియు మొగుళ్ళపల్లి మండల మహిళలకు అక్షర విజేత న్యూస్ ద్వారా శు భాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని మహిళల శ్రమ త్యాగం వారి గొప్పతనం మరువలేనివి అని అన్నారు.

## పంజాల ఐలయ్యకు ఉగాది పురస్కారం




**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం కు చెందిన ప్రముఖ కవి రచయిత విశ్రాంతి ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు ఉగాది పురస్కారం లభించింది. ఖమ్మం భక్తరాందాస్ కళా క్షేత్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వరమాధురిమ కల్చరల్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్ ముఖ్యఅతిథి శోభన్ బాబు విల్సన్ , వి.వి రెడ్డి, గడదాస్ రవీందర్ తదితరులు చేతుల మీదుగా అవార్డుతో పాటు మెమొంటో సర్టిఫికెట్ శాలువా తో ఘనంగా సత్కరించారు. ఉగాది పురస్కారం అందుకున్న ఐలయ్యను పలువురు సాహిత్యవేతలు అభినందించారు.

# రసూల్‌పురలో ఘనంగా ఇఫ్తార్ విందు






**విజేత, హైదరాబాద్ బ్యూరో :** రంజాన్ మాసం సందర్భంగా రసూల్‌పుర వార్డ్-2లోని గన్‌బజార్ గ్రౌండ్‌లో 313 గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మాజీ మెడికల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని 313 గ్రూప్ సభభాయ్, సమీర్ భాయ్, ఇర్ఫాన్, ఆసిఫ్, ఎంఐఎం నాయకులు ముక్కరం భాయ్, ముజ్జిబ్ భాయ్, టీఆర్ఎస్ నాయకులు షేక్ ఘౌస్, స్కూల్ బాబు సర్, ఎండి ఫాస్సీ భాయ్, ఎండి జీలాని, ఇల్లియాస్, ఇమ్రాన్, తస్సెన్ తదితరులు నిర్వహించారు.

# అనాధ శవానికి అంతక్రియలు

## నేనున్నానంటూ ముందుకొచ్చిన సర్పంచ్



**విజేతబయ్యారం :** మానవతా దృక్పథంతో గ్రామపంచాయితీ పరిదిలోని కాకతీయనగర్ లో అనాధ శవాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో దహనసంస్కారాలు చేశారు. బయ్యారం కాకతీయనగర్ లో ముత్యాల భద్రయ్య సతీమణి గత 20 రోజులుగా తిండి లేక ఆలనా పాలన లేక నా అన్నవారు కుటుంబ సభ్యులు ఎవరు లేక శనివారం రాత్రి చనిపోయారు ఆమెకు కుటుంబ సభ్యులు ఎవరు లేకపోవడంతో కాలనీ వాసులు బయ్యారం గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్ కి సమాచారం ఇవ్వగా స్పందించిన సర్పంచ్ శాంతికిషన్ తో పాటు బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య,మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వయిజర్ గుగులోత్ కిషన్ నాయక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,బీరెడ్డి సంగయ్య స్వయంగా డెడ్ బాడీని ట్రాక్టర్ లో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు,కాలనీ వాసులు,పాల్గొన్నారు.

# విద్యర్థుల నైపుణ్యం కై.. ఎస్ ఎల్ సి కార్యక్రమం..

## గౌరవ అతిధిగా ఆర్ అండ్ డి సంగీత..

## విద్యర్థి తల్లిదండ్రులకు పాఠ్యాంశం వివరించే అవకాశం

## ముఖ్య అతిధిగా రిజ్వనాఇమ్రాన్






**విజేత హన్మకొండజిల్లా బ్యూరోచిఫ్ :జూ** హన్మకొండ జిల్లాలో ఉన్న నారాయణ ( కార్పొరేట్) విద్యలయంలో ఘనంగా ఎస్ ఎల్ సి కార్యక్రమం జిరిగినట్లు ప్రిన్సిపల్ వి అలేఖ్య ప్రకటనలో తెలిపారు ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వనాఇమ్రాన్, ఆర్ అండ్ డి సంగీత హాజరుయ్యారు, ఈ సందర్బంగా డిజిఎం రిజ్వానా ఇమ్రాన్ మాట్లాడుతూ....విద్యర్థులు తమ నెత్రుత్వంలో సమావేశం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు ఈ కార్యక్రమం ద్వారా విద్యర్థులు తమ పురోగతి పాఠశాలలో నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రులకు వివరించే అవకాశం కలుగుతుందన్నారు,మాట్లాడే నైపుణ్యాలు, ఆత్మ విశ్వసం పెంపోదించేందుకు మంచి అవకాశం అన్నారు అనంతరం ఆర్ అడ్ డి సంగీతం మాట్లాడుతూ....విద్యర్థులు తమ తరగతి గదులను అలంకర్ణ చేసి ఏడాది మొత్తం నేర్చుకున్న విషయాలని వివిధ రూపాలలో ప్రదర్శించే అవకాశం ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలొ ఆర్ అండ్ డి సంగీత, డి జి ఎం రిజ్వనాఇమ్రాన్, ప్రిన్సిపల్ వి అలేఖ్య,అకాడమిక్ డిన్ రాజశేఖర్,ఏ ఓ ఆదిల్, కో ఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శ్యామల, శిరీష, వైస్ ప్రిన్సిపల్స్ అనూష, కరుణశ్రీ ఉపధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గున్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## పినపాక ఎంపీడీవో వెంకటేశ్వరరావు





**విజేత,, పినపాక :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పినపాక ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం భూపాలపట్నం గ్రామపంచాయతీలో సర్పంచ్ తొలేం స్వప్న ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణించాలని ఆయన కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మహిళల సేవలు అమోఘమని తెలియజేశారు. మహిళలు వారి హక్కులను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు 33% మహిళలకు రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిట్ట శిరీష, వెంకట్రావుపేట సర్పంచ్ సింధు, వార్డు మెంబర్లు సంధ్యారాణి, బొగ్గం రమణ, నిట్ట సావిత్రి, తులసమ్మ, మహేంద్ర, నరసింహారావు, అంగన్వాడీ టీచర్ సుజాత, ఆశా వర్కర్ నీలమ్మ మొదలైన వారు పాల్గొన్నారు.

# హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో గర్భాశయ క్యాన్సర్ నివారణ

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## తల్లితండ్రుల ఆమోదంతో కౌమార దశ బాలికలకు హెచ్.పి.వి. టీకా

## దేశ, విదేశాల్లో నర్సింగ్ విద్యార్థినులకు మంచి డిమాండ్.

## హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్.





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని రేడియాలజీ హబ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ వచ్చిందని అన్నారు. కౌమార బాలికలకు హెచ్.పి.వి. టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని, ఒకే మోతాదులో ఇవ్వనున్న హెచ్.పి.వి. టీకా గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని, టీకా సురక్షితమైనదని, ఖమ్మం జిల్లాలో ఉన్న బాలికలకు తల్లిదండ్రుల ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా హెచ్.పీ.వి. టీకా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి, అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం బిఎస్సీ నర్సింగ్ విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెల్త్ కేర్ లో నర్సులకు ప్రస్తుతం బాగా డిమాండ్ ఉందని తెలిపారు. ఆసుపత్రిలో పని చేసే అవకాశాలు మాత్రమే కాకుండా మన దేశంలో రోజు రోజుకు వృద్ధులను చూసుకునేందుకు నర్సుల అవసరం పెరుగుతోందని అన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అనేక అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. చదువుకునే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నర్సులు కొంత కాలం పని చేయడం వల్ల వారికి మంచి అనుభవం కలుగుతుందని, గ్రామీణ ప్రాంతంలో పరిస్థితులు గురించి అవగాహన పొంది భవిష్యత్తులో విధుల నిర్వహణ సమయంలో మెరుగ్గా పనిచేయగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరానికి భూగర్భ డ్రెయినేజీ మంజూరు...

## సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ డా. కడియం కావ్య కృతజ్ఞతలు





**విజేత హన్మకొండ జిల్లా బ్యూరోచిఫ్ :** వరంగల్ మహానగరానికి భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ) ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5,257.20 కోట్లకు పాలనాపరమైన మంజూరు ఇవ్వడం పట్ల శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ మహానగరానికి భూగర్భ డ్రెయినేజీ ప్రాజెక్టు మంజూరు చేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రజల కలను ముఖ్యమంత్రి నెరవేర్చారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండో ప్రధాన నగరంగా వరంగల్ మహానగరాన్ని అభివృద్ధి చేస్తామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నారని ఎంపీ తెలిపారు. మౌలిక సదుపాయాలు, వైద్య, విద్య, రవాణా తదితర అన్ని రంగాల్లో వరంగల్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని ఎంపీ అన్నారు. భూగర్భ డ్రెయినేజీ ప్రాజెక్టు అమలుతో నగరంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు వరద ముంపు సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వరంగల్ మహానగర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్‌ను రెండో రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులను అమలు చేస్తున్నదని చెప్పారు. త్వరలోనే మామునూర్ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని, అలాగే రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ స్థాపనతో పాటు కాకతీయ టెక్స్‌టైల్ పరిశ్రమల ప్రారంభానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే వరంగల్ పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో కొత్త దశకు చేరుకుంటుందని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.

# మా భూమి జోలికి రావద్దు మాకు న్యాయం చేయండి

## గట్టుసింగారం రైతు లోడిగా వెంకటనారాయణ ఆవేదన.




**విజేత ఖమ్మం ప్రతినిధి :** వారసత్వంగా వాటాగా వచ్చిన వ్యవసాయ భూమి విషయంలో మాకు న్యాయం చేయాలని, పంపకాల్లో వచ్చిన వాటా భూమి జోలికి రావద్దని కూసుమంచి మండలంలోని గట్టుసింగారం రైతు లోడిగా వెంకటనారాయణ ఈ సందర్భంగా రెవిన్యూ, పోలీస్ అధికారులను వేడుకున్నారు. కూసుమంచి మండలం గట్టసింగారం గ్రామానికి చెందిన రైతు లోడిగా వెంకటనారాయణ కృష్ణవేణి దంపతులు, వారి ఇద్దరు పిల్లలతో కలిసి ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు. మా అన్న లోడిగా వెంకన్నకు కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట 2.12 కుంటలు, గట్టు సింగారం 1.10 కుంటలు రెవిన్యూ గ్రామాలలో తన వాటా వ్యవసాయ భూమి ఉందన్నారు.. తమ్ముడైన నాకు గట్టు సింగారం రెవెన్యూ విలేజ్ లో 3.04 కుంటలు, జుజ్జులరావుపేట రెవిన్యూ విలేజ్లో 27 కుంటాల వ్యవసాయ భూమి ఉందన్నారు. ఈ రకంగా మా పెద్దలు వారసత్వంగా వచ్చిన భూమిని పంచి ఇచ్చారని తెలిపారు. 2020 సంవత్సరం నుంచి మా అన్న లోడిగా వెంకన్న నా వాటాకు వచ్చిన వ్యవసాయ భూమిలో తనకు వాటా ఉందంటూ గొడవ చేస్తూ ఏ పంట వేసిన నాశనం చేస్తూ చికాకు చేస్తున్నాడు. శుక్రవారం రోజు మా చేనుకు రక్షణగా మేము ఫెన్సింగ్ ఏర్పాటు చేశాము. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా శుక్రవారం రాత్రి సమయంలో చేనుకు వేసిన ఫెన్సింగ్ ధ్వంసం చేశారు. ఫెన్సింగ్ ధ్వంసం చేసిన దాంట్లో లోడిగా వెంకన్న తండ్రి లింగయ్య, లొడిగా వెంకన్న తండ్రి సైదులు, అతను భార్య లింగమ్మ, గార్ల బయ్యారం పోలీస్ స్టేషన్ సిఐగా పనిచేస్తున్న మా బాబాయ్ కొడుకు తమ్ముడు వరస లొడిగా రవీందర్ తల్లి లోడిగ రవణమ్మ ప్రమేయం ఉన్నట్లు తెలిపారు. ఇది అనుమానమే కాదని, నష్టం కలిగించే పనులు వీరే చేస్తారని మాకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఈనెల నాలుగో తేదీన గురువారం రోజున లోడిగా వెంకన్న తండ్రి లింగయ్య, భార్య రమాదేవి ఫోన్ చేసి మమ్మల్ని ఫెన్సింగ్ ఏర్పాటు ఎలా చేస్తారు అంటూ ఫెన్సింగ్ తొలగిస్తాం.. ధ్వంసం చేస్తామంటూ బెదిరించారు. ఈ విషయంపై వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయాల్లో నేను కోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు నాకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. పోలీస్ ప్రొటెక్షన్ కూడా ఉంది. ఇన్ని ఉన్నా కూడా మమ్మల్ని ఇబ్బంది పెట్టేలా మా అన్న లోడిగా వెంకన్న, అనుచరులతో కలిసి నన్ను నా కుటుంబాన్ని ఇబ్బంది పాలు చేస్తున్నారుని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంలో రెవిన్యూ, పోలీస్ అధికారులను కలిసిన కూడా సరిగ్గా స్పందించడం లేదు. కూసుమంచి పోలీస్ స్టేషన్కు వెళ్లి కేసు పెడితే పట్టించుకున్న దాఖలాలు లేవని, పోలీస్ వారి చర్యలు అవతల వారికే అనుకూలంగా ఉండేలా వ్యవహరిస్తూ నాలాంటి రైతుకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. రెవిన్యూ అధికారుల దగ్గరికి వెళ్లి సర్వే చేయమన్నా, హద్దులు పెట్టమన్నా కూడా పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ అనుదీప్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాకు న్యాయం జరిగేలా, మా వ్యవసాయ భూమి జూలక ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని గట్టుసింగారం రైతు లోడిగా వెంకటనారాయణ, కృష్ణవేణి దంపతులు, వారి పిల్లలు వర్షిత్, ఉత్తేజ్ సాయి ఖమ్మం ప్రెస్ మీట్ ద్వారా కన్నీళ్ళతో వేడుకున్నారు.


# సేవకు సెల్యూట్: ప్రఫుల్ దేశాయ్ మార్గ్ గా రోడ్డు





**విజేత, కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అలుగునూరు 8వ డివిజన్‌లో ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు స్థానిక ప్రజలు ఒక రోడ్డుకు ఆయన పేరును నామకరణం చేయడం ద్వారా కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99లో భాగంగా ఆదివారం అలుగునూరులో కొత్త రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ 8వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలుగునూరు ప్రాంతంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ గణపతి ఆలయం వరకు నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ. డివిజన్‌లో రోడ్లు, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎనిమిదవ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలుగునూరు ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు చాలా రోజుల నుండి రోడ్డు వీధి దీపాలు లేకుండా ఉన్నారు ప్రజలు చేసిన విజ్ఞప్తిని వెంటనే స్వీకరించి రోడ్డు నిర్మాణానికి అనుమతి తో పాటు వీధి దీపాలు,ఐమాక్స్ లైట్స్ పెట్టించినందుకు కృతజ్ఞతగా స్థానిక ప్రజలు, నాయకులు కలిసి ఈ రోడ్డుకు,ప్రఫుల్ దేశాయ్ మార్గ్ గా నామకరణం చేశారు. నగర ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న మున్సిపల్ కమిషనర్ ఆ రోడ్డుకు కమిషనర్ పేరు పెట్టడం అరుదైన ఘటనగా నిలిచింది. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసే అధికారులను గౌరవించే కొత్త సంప్రదాయానికి ఇది నాంది పలికిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అంతిమ దైవ గ్రంథం దివ్య ఖురాన్ మానవ జీవిత మర్మాన్ని బోధిస్తుంది



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** మనిషి చావు పుట్టుకల నడుమ మానవ జీవిత మర్మన్ని దైవ అంతిమ గ్రంథం ఖురాన్ సవివరంగా, స్పష్టంగా బోధిస్తుందని జమాతే ఇస్లామీ హింద్ నేషనల్ సెక్రెటరీ మౌలానా హామీద్ మొహమ్మద్ ఖాన్ అన్నారు. ఖురాన్ గ్రంథం రంజాన్ మాసం లొ అవతరించిందన్నారు. ఈ గ్రంథం కేవలం ముస్లిం సమాజానికి కాక మానవులందరి కోసం అవతరించిన సృష్టి కర్త ఆదేశాల ఉద్గ్రంథం అన్నారు. నేడు జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఖిల్లా మస్జిద్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ సృష్టికి మూలం మనిశే అని దైవం స్పష్టంగా ఖురాన్లో వెల్లడించినట్లు తెలిపారు. మనిషి మంచి వాడిగా, నీతి నిజాయితీగా, ధర్మబద్ధంగా మనుగడ సాగిస్తే సమాజం లోని ప్రజల మధ్య సత్ సత్సంబంధాలు మెరుగుపడతాయన్నారు. నిజమైన ధార్మిక భావజాలం ఉన్నప్పుడే శాంతి సామరస్యాలు, సోదర భావం వెల్లివిరుస్తాయని అన్నారు. రంజాన్ ఉపవాసాల ద్వారా దైవభీతి, సాటి మానవుల పట్ల సానుభూతి దయా గుణం కలిగి అదుకునేలా నెల యావత్తు శిక్షణఇవ్వడంజరుగుతుందన్నారు. ఈనెల రోజుల ఉపవాస శిక్షణ లో అలవర్చుకున్న దైవభక్తి సద్బుద్ధి, మానవతా విలువలు, మిగతా సంవత్సరం అంతా ఆచరణలో చూపాలని కోరారు. అలాంటప్పుడే రంజాన్ మాసంలో ఆచరించిన పుణ్యాలు, సత్కార్యాలు దక్కుతాయని అల్లాహ్ స్పష్టం చేసినట్లు వెల్లడించారు. జీవితం శాశ్వతం కాదని, ఇక్కడ తమ అరాచకాలు తప్పించుకున్న, మరణానంతరం కఠినమైన నరకాగ్ని శిక్ష అనుభవించక తప్పదని ఖురాన్ లో అల్లాహ్ హెచ్చరించాడని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యాక్రమములో జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ నగర అధ్యక్షులు జైనుల్ పాషా , సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్ స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ మతిన్ జమాఅతె ఇస్లామి హింద్ సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్, జమీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ మలిక్, అబ్దుల్ రఫీ, ఫయాజ్ ,అబ్దుల్ రజాక్ , లతీఫ్, ఇలియాస్, అబ్దుల్ రహీం, గౌస్,మొయినుద్దీన్, ఇబ్రహీం షరీఫ్, హిమాదుద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు సమాన హక్కులు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**



**విజేత,హైదరాబాద్ ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాన హక్కులు, సమ న్యాయం అందించాలని, వాటిని అనుభవించే పరిస్థితులు కల్పించాలని ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, యువతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా పరిగణిస్తున్నారు. కుటుంబంలో ఆడపిల్లలకు వారసత్వ ఆస్తి హక్కు సహా చట్టపరంగా కల్పించిన అనేక హక్కులు క్షేత్ర స్థాయిలో ఇంకా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు, భూములు ఈనాటికీ అధికారికంగా ఇంట్లో మగవాళ్ల పేరిట రిజిస్టర్ ఐ ఉన్నాయి. సామాజిక కట్టుబాట్లు, పురుషాధిపత్య వారసత్వ భావనలు, అధికార యంత్రాంగం కల్పించే ఆటంకాలతో పాటుగా చట్టపరంగా సంక్రమించిన హక్కుల పట్ల మహిళలలో కనీస అవగాహన లోపించడం మూలంగా భూమి దస్తావేజులలో మహిళలకు స్థానం దక్కడం లేదు..భూమికి యజమానురాలు కానప్పటికీ వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువుల కొనుగోళ్ల నుంచి కూలీలను పెట్టుకోవడం వరకూ మహిళలే దగ్గరుండి చూసుకుంటున్నారు అని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు. భూమి పట్టా మహిళా రైతుల పేరున లేకపోవడం మూలంగా అసలు ఆమె రైతు గుర్తింపునకే నోచుకోవడం లేదు..ఈ కారణంగానే సంస్థాగత రుణాలు, పంటల బీమా, నీటి పారుదల పథకాలు, ఇతర వ్యవసాయ అనుబంధ సేవలు, పర్యావరణహిత సాంకేతిక సదుపాయాలు ఇవేమీ మహిళా రైతులకు అందుబాటులోకి రావడం లేదు. ఈ పథకాలు, సేవలు అన్నింటికీ భూమి మీద యజమాన్య హక్కు కలిగి ఉండడం కనీస అర్హతగా మారడంతో మహిళా రైతులను పథకం ప్రకారమే వెలివేసినట్లయ్యింది అని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు. వ్యవసాయ భూముల మీద మహిళలకు హక్కు, నియంత్రణలు కల్పించడానికి సామాజిక పరమైన, సాంస్కృతికపరమైన, న్యాయ పరమైన ఆటంకాలు ఎదురవుతున్నాయి. వ్యవసాయానికి మహిళలు ఇచ్చే తోడ్పాటుకు, వాళ్ల పడే శ్రమకు గుర్తింపే లేకుండా పోయింది. ఆహార వ్యవసాయ ఉత్పత్తులను పండించడంలో మహిళలు పడుతున్న శ్రమకి తగిన గుర్తింపు లభించడంలేదు. దీంతో మహిళలను 'రైతు'గా కూడా పరిగణించడం లేదు. వ్యవస్థాగతంగా మహిళలను వెలివెయ్యడానికి సంస్థాగతంగా ఉన్న ఈ వివక్షను, అన్యాయాన్ని సరిదిద్దాలి..

**మహిళా వ్యవసాయానికి రక్షణ కరువు**

పనుల కోసం ఇంట్లో మగవాళ్లు వలసలు పోవడం నానాటికీ పెరుగుతున్నది. ఈ కారణంగా ఇంటిల్లిపాదికి తిండి సమకూర్చటం కోసం కష్టనష్టాలన్నీ భరిస్తూ మహిళలు వ్యవసాయం చేపట్టాల్సి రావడమనేది మరింతగా పెరుగుతోంది. మహిళలకు భూ యజమాన్య హక్కు కల్పించడం, తద్వారా వ్యవసాయ సాధనాలకు, శ్రమను తగ్గించే సాంకేతిక సదుపాయాలకు, పరపతి సౌకర్యం పొందడానికి, వ్యవసాయ రంగ సేవలు అందించడానికి వీలు కల్పించి వారికి సాధికారత సమకూరేలా చూడాలి. వ్యవసాయం, ఆహార భద్రత రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాలి. మహిళలకు బలవర్ధక ఆహారం, ఆరోగ్యం, సమత్వం అందించడం పట్ల శ్రద్ధ వహించాలి..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# స్త్రీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**స్త్రీ భూదేవితో సమానం**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం**

**పార్టీలో దివ్యాంగుల సెల్ ఏర్పాటుకు కృషి**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**









**విజేత ఖమ్మం ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా స్త్రీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, స్త్రీ భూదేవితో సమానమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా దివ్యాంగురాళ్లతో వారి అధ్యక్షులు భవాని చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేల్పుల మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నూతి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వలన నేటి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల కొంత ఆలస్యం మాత్రమే, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. దివ్యాంగుల పెన్షన్లు పెంచడానికి ప్రభుత్వానికి గుర్తు చేస్తామని తెలిపారు. జిల్లాలో సుమారు 36 వేల మంది దివ్యాంగులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వారి కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేసి కమిటీని నియమించి రాజకీయంగా చైతన్యం చేస్తామని హామీ ఇచ్చారు. స్త్రీని గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. స్త్రీ ఓర్పుకు మారుపేరని తెలిపారు. ఎన్ని సమస్యలు వచ్చినా తన కుటుంబాన్ని చక్కదిద్దటం స్త్రీ బాధ్యతగా వ్యవహరిస్తుందని గుర్తు చేశారు. దివ్యాంగుల పెన్షన్లు పెంచడంతోపాటు ఉపాధి వారి పిల్లల చదువులకు కావలసిన ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో వికలాంగ మహిళలకు స్వీట్లు పంచి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి, తేలూరి సుజాత, మేరుగు నాగమణి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# 14 - 15 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలి

**జీజీహెచ్ లో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హెచ్.పి.వి వ్యాక్సిన్ ను 14-15 సంవత్సరాల మధ్య వయసు కలిగిన బాలికలు అందరికీ తప్పనిసరిగా ఇప్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి తల్లిదండ్రులకు సూచించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆదివారం హెచ్.పి.వి వ్యాక్సిన్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి, లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్.పి.వి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమై నదని, దీనిని తీసుకోవడం వల్ల 95 శాతం వరకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నిరోధించుకోవచ్చని అన్నారు. ఈ వ్యాక్సిన్ పట్ల ఎటువంటి అపోహలు అవసరం లేదని, ఎవరు కూడా ఆందోళనకు గురి కాకుండా జిల్లాలో 14 - 15 వయస్సు కలిగిన 12,363 మంది బాలికలకు మిషన్ మోడ్ లో హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు ఇది కేవలం ప్రైవేటు ఆసుపత్రుల లోనే అందుబాటులో ఉండేదని, సర్వైకల్ క్యాన్సర్ ను నిర్మూలించా లనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రస్తుతం ఉచితంగా ఈ వ్యాక్సిన్ ను అందిస్తోందని తెలిపారు. జీజీహెచ్ తో పాటు జిల్లాలోని డిచ్పల్లి, ధర్పల్లి, నవీపేట్, వర్ని, మోర్తాడ్, బాల్కొండ, ఆర్మూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కూడా ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని సూచించారు. వ్యాక్సిన్ వేయించుకున్న వారు సర్టిఫికెట్ తీసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే అందుబాటులోకి తేనున్న హెల్త్ ప్రొఫైల్ కోసం ఈ సర్టిఫికెట్ ఉపయోగపడుతుందని అన్నారు. కాగా, వ్యాక్సిన్ తీసుకున్న వారిలో శారీరక బలహీనత వల్ల కొంతమందికి అలసట, జ్వరం వంటి లక్షణాలు కనిపించవచ్చని, అంతమాత్రాన భయపడకుండా పారసీటమల్ టాబ్లెట్ వేసుకుంటే సరిపోతుందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని వ్యాక్సిన్ తీసుకునేందుకు వచ్చిన బాలికలతో కలెక్టర్ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ అశ్విని, నర్సింగ్ సూపరింటెండెంట్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**విజేత చొప్పదండి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జాతీయ బిసి మహిళా సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్ అధ్యక్షతన జాతీయ బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బూర్ల చిత్రలేఖ చొప్పదండి జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను పంపిణీ చేసారు అనంతరం మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిని అధిరోహించాలని బాలికలను ఉద్దేశించి మాట్లాడారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**విజేత,తరిగొప్పుల :** ఇటీవల మరణించిన మృతురాలు అఖిల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జనగాం జిల్లా నాయకుడు ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి రూపాయలు 5 వేలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,అంకంరాజారాం , చింతల జైపాల్ ,సుంకరి కనకరాజు కలకుంట్ల రాజు,పండుగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి రంగంలోనూ శక్తిని చాటిన మహిళా మూర్తులు

**మహిళా దినోత్సవమున భద్రాచల రామయ్యకు తలంబ్రాలు**

**స్త్రీ లేకపోతే జననము లేదు: రామకోటి రామరాజు**



**విజేత గజ్వేల్ :** భద్రాచల రాములోరి కళ్యానానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని శ్రీసాయి నగర్ కాలనిలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలు కలశాలలో నింపి రామనామ స్మరణ చేసుకుంటూ పురవీధుల గుండా కాషాయ జెండాలు కలశాలతో భారీ ర్యాలీ తీశారు. రామకోటి రామరాజు భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము ఓలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ఇంతటి అదృష్టాన్ని కలగజేసిన రామకోటి రామరాజుకు చిందం సుభాష్ ఘనంగా సన్మానించారు. భక్తి రంగంలోనూ శక్తిని చాటిన మహిళా మూర్తులను రామకోటి రామరాజు అభినందించారు.

# కరణం వారి పెళ్లిలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



**విజేత,పాపన్నపేట :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి, స్వర్గీయ కరణం రామచంద్రరావు మనుమడు, సోమశేఖర్- పరిణిత కుమారుని వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ నాయకులు శేరి సుభాష్ రెడ్డి, పాపన్నపేట మండల మాజీ ఎంపీపీ అధ్యక్షులు లింగంపేట బాలాగౌడ్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైదరాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకలు జరిగాయి.

# ఏడుపాయల వనదుర్గాదేవి ని దర్శించుకున్న హైకోర్టు జడ్జి సురేందర్



**అక్షరవిజేత, పాపన్నపేట :** ఏడుపాయల శ్రీ వనదుర్గాదేవి అమ్మవారిని ఆదివారం హైకోర్టు జడ్జి సురేందర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఆలయ ఈఓ మఠం వీరేశం ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో హైకోర్టు జడ్జి సురేందర్ కు ఘన స్వాగతం పలికారు. అలయ గర్భాలయంలో వన దుర్గాదేవి అమ్మవారికి జడ్జి సురేందర్ కుంకుమార్చన, వివిధ విశేష పూజలు ను చేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని, తీర్థప్రసాదాలను సురేందర్ కు అందజేశారు. ఆలయ ఈఓ వీరేశం అలయమర్యాదలతో జడ్జి సురేందర్ కు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.

# వంట గ్యాస్ ధరలు తగ్గించాలని అంబేద్కర్ సెంటర్లో నిరసన

**సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**







**విజేత,, పినపాక :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్ స్ట్ )సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్టేట్ కమిటీ పిలుపులో భాగంగా బిజెపి అవలంబిస్తున్న కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ప్రజలపై భారం మోతే గ్యాస్ రేట్లను తక్షణమే తగ్గించాలని స్థానిక అంబేద్కర్ సెంటర్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ త్వరలోకొచ్చిన కేంద్రఎిజూ ప్రభుత్వం రోజురోజుకు ప్రజలపై భారం మోపుతూ ఒకేసారి గ్యాస్ పండగ 60 రూపాయలు పెంచడం దారుణమని పేదల అది పేదలకు విపరీతమైన భారం అని కమర్షియల్ సిలిండర్ ధర 115 రూపాయలు పెంచి సామాన్యుల పైన భారం మోపుతూ. ఆదాని అంబానీ బిల్లా కంపెనీల రాయితులు రుణాలు ఇస్తూ సంపన్నులు తయారు చేస్తున్నారని పేదలను మాత్రం అడుగంటు పోయే విధంగా ధరలు పిలుస్తున్నారని ఇప్పటికైనా పెంచిన గ్యాస్ రేట్లు మరియు నిత్యవసర ధరలు తగ్గించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సీనియర్ నాయకులు కొడిశాల రాములు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్టల నాగమణి. డి వెంకన్న. ఎస్ వెంకటరావు. మండల కమిటీ సభ్యులు తోట పద్మ. సారిక. ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు మాదాసి అఖిల్. తేజ ఆఫీస్ కార్యదర్శి నరసయ్య.రాజమ్మ. ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు


# వనమా సరస్వతికి ఘనంగా నివాళులు

**నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.**



**విజేత ఖమ్మం ప్రతినిధి :** వైరా మండలం పాలడుగు గ్రామ మాజీ సొసైటీ అధ్యక్షులు సిపిఎం సీనియర్ నాయకులు వనమాచిన్న సత్యనారాయణ వారి సతీమణి సరస్వతి ప్రధమ వర్ధంతి వారి స్వగ్రామము నందు పాలడుగు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సరస్వతి వారి చిత్రపటానికి పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ వనమా సత్యనారాయణ వారి కుటుంబం సిపిఎం పార్టీగా ఉంటూ పార్టీకి తోడ్పాటు అందిస్తూ గ్రామంలో పలు ప్రజాసేవ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం. సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, వనమా చిన్న సత్యనారాయణ, వనమా శ్రీనివాసరావు, వనమా రమేష్, వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, మండల కమిటీ సభ్యులు కిలారు శ్రీనివాసరావు, కారుమంచి జయరాజు, షేక్ మజీద్, చిత్తారి నాగరాజు, చిత్తారి లక్ష్మణ్, షేక్ మజీద్ బి, షేక్ రెహనా, తాళ్లూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేత



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన దేవరాయ బుజ్జి వెంకటయ్య కుమార్తె నవవధువు కళ్యాణి వివాహానికి మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,సర్పంచ్ భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ తో కలిసి పుస్తె మెట్టెలు అందజేసి పేదింటి ఆడబిడ్డకు అండగా నిలిచారు 9వ వార్డు సభ్యుడు డేగల ప్రభాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ చేయడంలో తృప్తి ఉంటుందని,నేను సంపాదించిన దానిలో కొంత పేద ప్రజలకు సహాయం చేయడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తనను ఎన్నుకున్న వార్డు ప్రజలకు అండగా నిలిచి,పేదింటి ఆడబిడ్డకు పుస్తె మెట్టెలు అందజేయడం అభినందనీయమని,ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్,వార్డ్ సభ్యులు నీరుడి రాజు,కొండని లక్ష్మి కరుణాకర్,మ్యాకల శ్రీనివాస్,చిన్నబోయిని మల్లేశం,తాడూరి నవనీత లక్ష్మణ్ గౌడ్,దండు కర్ణాకర్, కొండని లక్ష్మి నరేష్,చెక్కల లక్ష్మి స్వామి,గ్రామ పెద్దలు డాక్టర్ అజయ్ పటేల్,చెక్కల రాములు,ఏడెల్లి మల్లేశం, ఎడెల్లి బాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించేశక్తి స్త్రీలకుఉంది

భూపాలపల్లి జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్

కోట రాజబాబు





**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించే మహాశక్తి స్త్రీకి ఉందని,ఆమె సాధికారతే సమానత్వపు సమాజానికి నిజమైన దారి అని అన్నారు,ఈ సందర్భంగా స్త్రీ మూర్తుల అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రంథాలయ మహిళ సిబ్బందినీ మరియు గ్రంథాలయానికివచ్చిచదువుకునే మహిళా పాఠకులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తిరుపతి రెడ్డి లైబ్రేరియన్ రాణి పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న వినయ్ కుమార్ రెడ్డి





**విజేత, ఆర్మూర్ :** ఆర్మూరు మండలం అమ్దాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి, సాగర్ కార్యకర్తలు మరియు సంజీవ్ గార్ల ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించి అమ్దాపూర్ వాసులు మరియు వారితో పాటు పాల్గొన్న అందాపూర్ సర్పంచ్ లింబాద్రి ఉప సర్పంచ్ దండు రాజు ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు శాల ప్రసాద్, భూపేందర్ నాయకులు ప్రవీణ్,తలారి పోచయ్య, శ్రావణ్,బి రాజేశ్వర్,జిమ్మీ రవి,సునీల్ రెడ్డి నవీన్, కొంతమురళి నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.

# కోటగుళ్లలో చిట్యాల ఎస్ఐ హేమలత ప్రత్యేక పూజలు





**విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం చిట్యాల పోలీస్ స్టేషన్ రెండవ ఎస్ ఐ హేమలత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# విద్యార్థులతో విజ్ఞాన విహారయాత్ర



**విజేత,చొప్పదండి :** చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ పాఠశాల విద్యార్థులను ఆదివారం విజ్ఞాన విహారయాత్ర లో భాగంగా సరస్వతి దేవాలయం బాసరకు తీసుకెళ్లారు. అక్కడనుండి విద్యార్థులకు పోచంపాడ్ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు సందర్శించి అలాగే జల విద్యుత్ శక్తి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు అలీ సాగర్ లేక్ పార్కును సందర్శించి విద్యార్థులచే బోటింగ్ చేయించారు విద్యార్థులచే మహిళా ఉపాధ్యాయుల కు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, మహిళా ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి సుంకే ఉమాదేవి లకు ప్రైవేటు ఉపాధ్యాయుని సాహితీకి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు పసునూరి శ్రీధర్ సముద్రాల అంజయ్య సిఆర్పిఎస్ సురేందర్ జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ముంబై చర్చిలో ఘనంగా మహిళా దినోత్సవం



**విజేత,ఆర్మూర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా మహిళాలు తమ హక్కులు, స్వాభిమాన, పండుగ గా జరుపుకుంటారు. అందులో భాగంగానే ఆదివారం ఉదయం ముంబై శాంతాక్రూజ్ ఈస్ట్ వాకోలా లోని పాస్టర్ ప్రభుదాస్ సుంకరి గారి ఆధ్వర్యంలో సాగే "అగ్నిజ్వాల క్రైస్తవ చర్చి"లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చర్చి క్రియాశీల జనుడు సుంకరి సదానంద్ మాట్లాడుతూ తమ చర్చి జాతీయ మరియు అంతర్జాతీయ ఉత్సవాలు గత పది ఏళ్ళుగా జరుపుతూ వస్తున్నామని అన్నారు. ఆరంభంలో మహిళ లందరు కల్సి ఆనందంతో కేక్ కట్ చేసి, ఒకరినొకరు ఆత్మీయంగా కరచాలనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మరియమ్మ సుంకరి, సహీదా సుంకరి, శ్రేయ సుంకరి, సుఖదా, మాధవి, మరియా కెవ్డా, సప్నా బొజ్జా, సత్తెక్క జిన్నా, మల్లమ్మ బొజ్జ, సుజాత పిలగిరి, సుమన్ చార్నియా, ప్రియ జాదవ్, మంగళ్ సూర్యవంశీ, సంజన విశ్వకర్మ, పూజ మాంచి, మంజు, పర్యంజ్యోతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం



ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీ రంగారావు కూడలిలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడు తూ మహిళలకు ఆర్థిక స్వేచ్ఛను కలిగించే విధంగా స్వయం ఉపాధి పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దటానికి అనేక చర్యలు చేపట్టిందన్నారు. మహిళలను గౌరవించడం,పూజించటం మన సనాతన ధర్మంలో భాగమని, అర్ధనారీశ్వర తత్వం అదే చెబుతుందని అన్నారు. వందల సంవత్సరాలుగా విదేశీయులైన మొగలులు, బ్రిటిష్ వారి పాలన ఫలితంగా సనాతన ధర్మానికి ఎంతో హాని కలిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను ఆటబొమ్మలుగా చూసే విదేశీ సంస్కృతి దేశంలో ప్రవేశించింద ని విమర్శించారు. 1947లో స్వాతంత్ర సాధన అనంతరం మన ధర్మాన్ని కాపాడుకునే అవకాశం కలిగిందన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి వంటి ఎందరో వీర నారీమణులు స్వాతంత్ర పోరాటం చేసి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారనీ ప్రశంసించారు. డొక్కా సీతమ్మ వంటి సేవా గుణం కలిగిన ఆదర్శ మహిళలను నేటికీ మనం అనుసరిస్తున్నామన్నారు.ఈ ఆదర్శలతోనే ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టార ని, శ్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం, డ్వాక్రా మహిళలకు వివిధ పథకాల ద్వారా రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించారని చెప్పారు. మహిళ ల రక్షణకు ఫోన్లలో ప్రత్యేక యాప్ ల ద్వారా ఎక్కడ ఏ నేరం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారన్నారు. ఎక్కడ మహిళ ఆపదలో ఉన్నా తక్షణమే ఆ ప్రదేశానికి పోలీసులు చేరుకునే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాడేపల్లిగూడెం అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, మహిళా మణులందరూ భాగస్వాములు కావాలని కోరారు. అభివృద్ధి వేగవంతమవుతుందనే ఉద్దేశంతో తాహాశీల్దార్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తదితర ప్రభుత్వ అధికారులుగా మహిళలను తీసుకువచ్చామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రతి మహిళ అందిపుచ్చుకొని, సాధికారత సాధించి, దేశాభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. మహిళా దినోత్సవ సందర్భంగా పలువురు ప్రభుత్వ మహిళా ఉద్యోగులను సత్కరించారు. పెదతాడిపల్లికి చెందిన గ్రూప్ వన్ సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ గా విజయం సాధించిన జాలాది రమ్యశ్రీ ని ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి ఈతకోట తాతాజీ, ఎమ్మార్వో రాజరాజేశ్వరి, ఎక్సైజ్ సీఐ స్వరాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, స్పెషలాఫీసర్ మల్లికార్జున రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేపల మంగ బాయ్ , బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి , బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పైడికొండల సింధు, పెంటపాడు మండలం ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి, దాసరి కృష్ణవేణి, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరా వు, మద్దాల మణికుమార్, వాడపల్లి సుబ్బరాజు, పసల కొండ, కూటమి నాయకులు మాట్లాడారు.

# మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగి సమాజంలోగౌరవప్రదమైన స్థానం పొందాలి



భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులుగండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,మెప్మ పీడీ, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, మహిళాసంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాగండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళల సాధికారత కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధి ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారు విద్య, ఉద్యోగాలు ఇతర అవసరాల కోసం సులభంగా ప్రయాణించే అవకాశం కలిగిందని ఆయన తెలిపారు. అలాగే సౌర శక్తి వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు గృహాలునిర్మించిమహిళల పేర్లపై నమోదు చేయడం ద్వారా మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.నాయకులు మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసివారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# హెచ్ పి వి టీకా గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ బారి నుండి కాపాడుతుంది

భూపాలపల్లి శాసనసభ్యులు

గండ్ర సత్యనారాయణ రావు



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** హెచ్ పివి టీకా గర్భాశయ ముఖ ద్వారా కాన్సర్ బారి నుండి కాపాడుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని ఆయన సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణలో ఈ వ్యాక్సిన్ ప్రభావవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని టీకా వేయించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 2425 మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ హెచ్‌పీవీ టీకా అందించే కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ చేపట్టిందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ని ప్రధాన ఆసుపత్రితో పాటు మహాదేవ పూర్, చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో టీకా వేస్తారని సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించి వాక్సిన్ వేయించాలని సూచించారు. పిజిషియన్, పిడియాట్రిషన్, అనేస్థీషియా పర్యవేక్షణలో ఆరోగ్యం పరీక్షించి తదుపరి వాక్సిన్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉప వైద్యాధికారి డా శ్రీదేవి, డా ఉమాదేవి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చైతన్య టెక్నో స్కూల్ సప్తమ వార్షికోత్సవ వేడుకలు

ఎస్ఎస్‌సి--2025లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం.

సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణం లోని గుడిపాడు రోడ్‌లో గల చైతన్య టెక్నో స్కూల్ లో సప్తమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్ రాజేశ్వరరావు, జాతీయ బి.సి. సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాసరావు సత్తుపల్లి మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ దూదిపాల రాంబాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సి–2025లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గురువులను గౌరవించాలని సూచించారు. మండల విద్యాధికారి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉన్నత విద్యా ప్రమాణాలతో గుర్తింపు పొందిన విద్యాసంస్థగా పాఠశాల ఎదగడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎదుళ్ల మురళీకృష్ణ, డైరెక్టర్లు ఆర్ సుజాత, ఆర్ రాకేష్, ఎం రవికుమార్, వై ఉష, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



**విజేత:హన్మకొండ :** రిసోనేన్స్ జూనియర్ కాలేజ్ హనుమకొండలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా మహిళల ప్రతిభను ప్రోత్సహించే విధంగా పలు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కృషి ప్రతి రంగంలో గొప్ప ప్రేరణగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం అభినందించింది ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ మహిళలు కుటుంబం మాత్రమే కాక సమాజ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. విద్య, ఉద్యోగం, నాయకత్వం వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. డైరెక్టర్ రమ్య రాజిరెడ్డి మాట్లాడుతూ మహిళల సహనం, కృషి, అంకితభావం సమాజ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని తెలిపారు. నేటి మహిళలు విద్య ద్వారా శక్తివంతంగా మారి అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారని, యువతులు తమ లక్ష్యాలను సాధించడానికి ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం పలు ఆటపాటలు, వినోద కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల డైరెక్టర్లు మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ గోపాలరావు మరియు సి ఎం ఓ రగోతంరెడ్డి. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, సిబ్బంది, మార్కెట్ ఎగ్జిక్యూటర్స్ భూపాల్ గోలి కిషన్ రెడ్డి ఏకాంబరం పి మహేందర్ మురళీకృష్ణ గువ్వల కుమారస్వామి శ్రీ రామరాజు విద్యాసాగర్ కొట్టే అశోక్ శ్రీనివాస్ సార్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

### ప్రతి పేదవాడికలను నిజం చేస్తుందన్న కాంగ్రెస్ పార్టీ

**విజేత, దేవరకొండ :** దేవరకొండ మండలంలోని దుబ్బ తండా, చింతబావి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని, ఇంటి యాజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ మండలంలోని గిరిజా నగర్ తండా, యల్లారెడ్డి బావి గ్రామంలో ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరు అయిన 10లక్షల రూపాయల నిధులతో గ్రామ మహిళా సమాఖ్య భవనలను శంకుస్థాపన చేయడం జరిగింది దేవరకొండ మండలంలోని సూర్య తండా, దుబ్బ తండా, చింత బావి, జిల్లెపల్లి, వెంకట్ తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది దేవరకొండ మండలంలోని గిరిజా నగర్ తండాలో నూతనంగా నిర్మించబోయే గ్రామ పంచాయతి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం ద్వారా అనేక కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతోంది. కొత్త ఇంటిలో లబ్ధిదారులు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నాం. రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మహిళల పేరుతో అందిస్తున్నాం. సోలార్ విద్యుత్ నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు



మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నాం ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన 10 లక్షల రూపాయల నిధులతో గ్రామ సమాఖ్య విఓ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల బలోపేతానికి ఈ విఓ భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు రోడ్డు నిర్మాణ పనుల్లో రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రజలకు వేగవంతమైన పారదర్శక సేవలను అందించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలో ప్రజాప్రభుత్వం దృష్టి సారించింది వారి ఆలోచనలకు అనుగుణంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోని కార్యక్రమాలను అధికారులు విజయవంతం చేసేందుకు అంకిత భావంతో పని చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, బి ఎల్ పి ఓ శంకర్ నాయక్,డిఈ నాగేష్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ పార్వతి, ఏఈ లు,మహిళా సంఘాల నాయకురాలు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శిల్పారామంలో స్వరాంజలి అకాడమీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** మాదాపూర్‌లోని శిల్పారామంలో స్వరాంజలి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శనలు చేశారు. అల్వాల్‌కు చెందిన స్వరాంజలి అకాడమీ అధ్యక్షురాలు వర్ష తన విద్యార్థులతో కలిసి భరతనాట్యం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులు దశావతారాలపై ఆధారిత నృత్య ప్రదర్శన చేయడం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వారి ప్రతిభను చూసి అక్కడికి వచ్చిన ప్రేక్షకులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ శిల్పారామం వంటి వేదికపై తమ పిల్లలు నాట్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా స్వరాంజలి అకాడమీ ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

# ఇబ్రహీంపట్నం కోర్టు మహిళా దినోత్సవ వేడుకలు







**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం కోర్టు భవనంలో న్యాయవాది పరిషత్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల్ మండల మహిళ సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు హాజరైనరు. ఈ కార్యక్రమంలో మహిళా కోర్టు సిబ్బంది దేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతిని సూచించే వస్త్రధారణతో విచ్చేసి సాంస్కృతి, కార్యక్రమాలు, పాటలు, ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తర్వాత న్యాయమూర్తులను మహిళా సిబ్బందిని మరియు మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ శంకర శ్రీదేవి మాట్లాడుతూ... ప్రతి మహిళా చదువు, కుటుంబ నిర్వహణ, మహిళ ఆర్థిక స్వలంబన తో మహిళా సాధికరత జరుగుతుందని చెప్పడం జరిగింది, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ రిటలాల్ చందు మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్నిట్లో ముందున్నారని 33 శాతం మహిళ రిజర్వేషన్స్ మించి తమ ప్రతిభ పాటవాలతో అన్ని రంగాలలో పురుషులకంటే ఎక్కువ ఉన్నత స్థానంలో ఉన్నారని, అదేవిధంగా పురుషులు, స్త్రీలు సమానమేనని ఒకరు తక్కువ ఒకరు ఎక్కువ కాదని ఇద్దరు 100 శాతం ఉంటేనే మహిళ విజయం పొందినట్టు అని ప్రతి మహిళా విజయం వెనుక ఒక పురుషుల సహకారం ఉంటుందని, భయమనే పదానికి ఆడవారిని ఒక ఉదాహరణగా చూపించొద్దని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తాగా వచ్చిన గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నాంపల్లి రిటైర్డ్ ప్రిన్సిపల్, రచయిత మోటివేషన్ స్పీకర్, సోషల్ వర్కర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో స్త్రీల పాత్ర ప్రధానమైనదని, ఒక మహిళ జ్ఞానానికి, సంపదకు, శక్తికి, న్యాయానికి వారు ప్రధాన సూచికలు అని, వారి లేనిదే ఏ రంగంలోనైనా పురోగతి సాధ్యం కాదని, వ్యక్తి నిర్మాణంలో మహిళ ఒక అమ్మగా ఒక అక్కగా, ఒక చెల్లిగా, ఒక స్నేహితురాలిగా, భార్యగా సరైన మార్గంలో నడిపించడం ద్వారా దేశ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ యశ్వంత్ సింగ్, న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం, అధ్యక్షులు న్యాయవాది పరిషత్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దశీ వెంకటేశం, బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం ప్రధాన కార్యదర్శి న్యాయవాది పరిషత్ ఉపాధ్యక్షులు ఆరిగే శ్రీనివాస్ కుమార్, న్యాయవాదులు అంజన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, గణేష్, శ్రీకాంత్, మహిళా న్యాయవాదులు సుష్మ, కావ్యకృతి, మేఘన, కోర్టు సిబ్బంది, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలం మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ముదిరాజులంతా ఐకమత్యంగా ఉండాలి

### ముదిరాజ్ సంఘ నాయకులను సన్మానించిన

### తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది కొట్టాల యాదగిరి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి ముదిరాజ్ సంఘం నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ అధ్యక్షులు పోయిల కనకయ్య ప్రధాన కార్యదర్శి రమేష్ కార్యదర్శి కనకయ్య సంయుక్తకార్యదర్శి స్వామి వార్డ్ మెంబర్ పోయిల లావణ్య ఆంజనేయులు లను తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది కొట్టాల యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ముదిరాజులంతా ఐకమత్యంగా ఉండాలని ముదిరాజ్ వివిధ పార్టీలలో కొనసాగినప్పటికీ వారిని గెలిపించుకోవడం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. అప్పుడే ముదిరాజులు అన్ని రంగాలలో ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట కృష్ణలు పోయిల మల్లేశం తోట సాయిలు దేశమైన కనకయ్య గుర్రాల నరేష్ పోయిల జాంగిరి తోట సత్యం కొంతం కనకయ్య గుర్రాల భాను పోయిల సత్యనారాయణ గుర్రాల కుమార్ తోట గణేష్ ముదిరాజ్ కులాస్తులు తదితరులు పాల్గొన్నారు.

# “మహిళలు ఆత్మగౌరవంతో జీవించడమే వారికి నిజమైన సాధికారత



### “ముఖ్యంగా బాల్య వివాహాలను నిర్మూలిస్తే మహిళల హక్కులను కాపాడినట్లే.

### జిల్లా సంక్షేమ అధికారిణి ఈ పి ప్రేమలత.

**విజేత వెంకటాపురం. నూగురు :** వెంకటాపురంలో ఉన్న కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ బ్రదర్ లూర్దురాజ్, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా హక్కులపై సామాజిక చైతన్యం కోసం స్థానిక వెంకటాపురం తహశీల్దారు కార్యాలయం నుండి కాఫెడ్ సంస్థ సమావేశ వేదిక వరకు 500 మంది మహిళలతో ప్రత్యేకంగా ర్యాలీ తీయడం జరిగింది. అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ములుగు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి ఈ పి . ప్రేమలత, మాట్లాడుతూ “బాల్య వివాహ ముక్త్ భారత్” నినాదంతో భారత ప్రభుత్వం 2030 నాటికి బాల్య వివాహాలు లేని భారత దేశ నిర్మాణమే ధైర్యంగా ముందుకు వెళ్తుందని, దానికి అనుగుణంగా మనమంతా బాల్య వివాహ రహిత ములుగు జిల్లాను రూపొందించడం లో భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు. వివాహాలను నిర్మూలిస్తే మహిళల హక్కులను కాపాడినట్లేనని అన్నారు. అనంతరం తాను మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను నిరూపిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు ధైర్యం, కృషి, నాయకత్వంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళలకు విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబన కల్పించడమే సమాజ పురోగతికి ప్రధాన ఆధారం అని ఆమె పేర్కొన్నారు. మహిళల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకుని మహిళలు మరింత శక్తివంతంగా ఎదగాలని ఆమె సూచించారు. అదేవిధంగా సభకు అధ్యక్షత వహించిన కాఫెడ్ సంస్థ డైరెక్టర్ బ్రదర్ లూర్దురాజ్, మాట్లాడుతూ, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని అన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి కాఫెడ్ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మరియు వాజేడు మండలాల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల మహిళా సర్పంచులు, మాజీ మండల మహిళా ప్రజా ప్రతినిధులు





ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వారు కూడా మహిళలు ఐక్యంగా ముందుకు సాగితే సమాజంలో మరింత మార్పు తీసుకురాగలమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తదనం బాల్య వివాహ నిషేధ చట్టం- 2006 ㅇ పోక్సో చట్టం - 2012 లను గురించి ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ వివరించారు. కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో గత 2 నెలలుగా వెంకటాపురం ㅇ వాజేడు మండలానుండి కుట్టు మిషన్ లో శిక్షణ పొందిన యువతులు ㅇ మహిళలకు విచ్చేసిన అతిథుల చేస్తుల మీదుగా కుట్టు మిషన్ లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వెంకటాపురం ㅇ వాజేడు మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో స్వచ్ఛందంగా సేవలందిస్తున్న మహిళలను కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బి ల్ శీ గా అవార్డు అందుకున్న కోర్స సమ్మక్క ను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో కేజీబీవీ వెంకటాపురం పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చివరగా ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మరియు పాల్గొన్న వారికి కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సీడీపీఓ ముత్తమ్మ, సూపర్వైజర్ పుష్పలత, శ్యామల, కేజీబీవీ టీచర్ల బృందం, సుధాకర్ లారెన్స్, కాఫెడ్ సంస్థ నుండి బ్రదర్ బాబు ㅇ సిబ్బంది, హెచ్ సి ఎల్ కేస్ వర్కర్ వై.చంటి, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వెంకటాపురం మరియు వాజేడు మండలాలకు చెందిన సుమారు 500 కి పైగా మహిళలు ㅇ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్!!





**విజేత, శివంపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జలిగం రాకేష్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జిహెచ్ఎంసి మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులకు మహిళా దినోత్సవం సందర్భంగా శాలువలతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జలిగం రాకేష్ మాట్లాడుతూ దేశ ప్రగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని ప్రతి మహిళ శక్తికి ప్రతిరూపమని, ఎలాంటి కష్టాలు వచ్చినా వాటిని అధిగమించి విజయాలను సాధించే ధైర్యం మహిళలకు మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రసున్న నగర్ అధ్యక్షులు రామచందర్, పద్మా నగర్ ఫేస్ టు మాజీ అధ్యక్షులు భాస్కర్ రాజు, అంబేద్కర్ నగర్ మాజీ అధ్యక్షులు నజీర్, నరేందర్, రవి శేఖర్, మహేశ్వరి మరియు జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మడగూడలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని మడగూడ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళల కోసం ముగ్గులు పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి సందడి వాతావరణం నెలకొల్పారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పద్మలత ముఖ్య అతిథిగా హాజరై మహిళలను ప్రోత్సహించారు. కమల, శ్రీదేవి, సునీతతో పాటు గ్రామంలోని అనేక మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు. పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేసి అభినందించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ అందరూ కలిసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

# గత ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట



### ముస్లింల అభివృద్ధికి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది.

### బాల్కొండ ‘షాదీఖానా’ నిధుల నిలుపుదలపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

### అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందే వరకు పోరాడుతాం.

### మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.

**విజేత, బాల్కొండ :** బాల్కొండ మండల కేంద్రంలో ముస్లీమ్



మైనారిటీ సోదరులతో కలిసి నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ

**కేసీఆర్ పాలన - సంక్షేమ స్వర్ణయుగం**

గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిజమైన లౌకికవాదంతో ముస్లిం మైనారిటీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.ముస్లింలలో ఉన్న పేదరికాన్ని తొలగించేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలు,షాదీ ముబారక్,కేసీఆర్ కిట్ వంటి అనేక వినూత్న పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అటకెక్కించిందని వేముల విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ సరిగ్గా లేదని, ప్రజలకు అందుతున్న అనేక పథకాలు ఇప్పుడు నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**షాదీఖానా నిధులపై నిలదీశారు**



తాను మంత్రిగా ఉన్న సమయంలో బాల్కొండలో షాదీఖానా నిర్మాణం కోసం సెక్రటేరియట్ నుండి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అనుమతితో సుమారు 30 లక్షల రూపాయల నిధులు మంజూరుచేయించానని తెలిపారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేయడం లేదా క్యాన్సిల్ చేయడం దురదృష్టకరమని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినా పాత జీవోలను, అభివృద్ధి పనులను కొనసాగించాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులను ఎందుకు నిలిపివేస్తున్నారని కాంగ్రెస్ నాయకులను, ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆయన ముస్లిం సోదరులకు సూచించారు. బాల్కొండ షాదీఖానా నిర్మాణం కోసం తాను వ్యక్తిగతంగా పోరాడతానని,నిధులు వచ్చే వరకు విశ్రమించబోనని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ముస్లిం పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలలకు శుభాకాంక్షలు తెలియచేసిన సర్పంచ్ జోరుక సదయ్య..



**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, ( మాజీ జెడ్పిటిసి ) ప ర్లపల్లి గ్రామ మహిళలకు మొగుళ్ళపల్లి మండల మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు, వారు మాట్లాడుతూ మహిళలు కుటుంబం మాత్రమే కాక సమాజ నిర్మాణంలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నారని విద్య, ఉద్యోగం, నాయకత్వం వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

## మాతృమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై!!



**విజేత, శివంపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాతృమూర్తులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక మహిళ అమ్మ ప్రస్థానం నుండి అర్ధాంగిగా అంటే భార్య స్థానం వరకు మోయలేనంత మోస్తుంది ఒక స్త్రీ భార్యగా ఈ ప్రపంచ సృష్టికి మూలం మహిళ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే అది ఒక వేడుక కాదు అది మన అందరి బాధ్యతగా భావించుదాం ఒక మహిళా అమ్మగా లాలిస్తుంది అక్కగా బాధ్యత తెలియజేస్తుంది చెల్లిగా ఆప్యాయత అనురాగం పంచుతూ అందరినీ ఆదరిస్తుంది మన సమాజంలో మహిళల పాత్ర కీలక మనీ మహిళలు పురుషులతోపాటు సమానంగా రాణించాలని ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై ఆకాంక్షించారు.

## వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



**విజేత,చొప్పదండి :** చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుల కొమురయ్య, ఉపాధ్యక్షులు గుర్రాల సత్యనారాయణ రెడ్డి, గన్ను దేవేందర్ రెడ్డి, రామగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గన్ను లింగారెడ్డి, కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, కోశాధికారి గర్రెపెల్లి సంజీవ్, సహాయ కార్యదర్శులు బండారి శంకర్,తౌటు మల్లేశం, కట్ల సంపత్, సంయుక్త కార్యదర్శులు తౌటు లచ్చయ్య, దుర్గం గంగాధర్, గుండ రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటీసి లు గ్యాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సంఘ సేవకులు!

తాజా మాజీ జెడ్పిటీసి పబ్బ మహేష్ గుప్త!!



**విజేత, శివంపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాతృమూర్తులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని శివంపేట మండలం ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ఒక మహిళ అమ్మ ప్రస్థానం నుండి అర్ధాంగిగా అంటే భార్య స్థానం వరకు మోయలేనంత మోస్తుంది

**ఒక స్త్రీ భార్యగా ఈ ప్రపంచ సృష్టికి మూలం మహిళ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే అది ఒక వేడుక కాదు అది మన అందరి బాధ్యతగా భావించుదాం ఒక మహిళా అమ్మగా లాలిస్తుంది అక్కగా బాధ్యత తెలియజేస్తుంది చెల్లిగా ఆప్యాయత అనురాగం పంచుతూ అందరినీ ఆదరిస్తుంది మన సమాజంలో మహిళల పాత్ర కీలక మనీ మహిళలు పురుషులతోపాటు సమానంగా రాణించాలని ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## బాల్కొండ గ్రామపంచాయతీలో ఉచిత కంటి వైద్య శిబిరం





**విజేత,బాల్కొండ :** బాల్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిజామాబాద్ కు చెందిన డాక్టర్ నవీన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరము జరిగింది. శిబిరంలో డాక్టర్ నవీన్ తో పాటు సిబ్బంది దాదాపు 75 మందికి పైగా రోగులకు ఉచితంగా వైద్య సేవలను అందించారు.సర్జరీలు అవసరమైన రోగులకు హాస్పిటల్లో ఉచితంగా సర్జరీలు చేస్తామని డాక్టర్ నవీన్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ గాండ్ల రాజేష్, ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాల్కొండ లయన్స్ క్లబ్ ఫోర్టు ఆధ్వర్యంలో డాక్టర్ నవీన్ కు ఘనంగా సన్మానం జరిగింది.క్లబ్ చైర్మన్ కళ్యాణ్ రాజేందర్ ఘనంగా శాలువతో సత్కరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**విజేత, బాల్కొండ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా బాల్కొండ గ్రామ పంచాయతీ లో పనిచేసే పరిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది లయన్స్ క్లబ్ అధ్యక్షులు సల్లగరిగే రాజేందర్,సెక్రటరీ భోజన్న, ట్రెసారర్ భూస శ్రీనివాస్ మరియు చౌటి కిషన్,ద్యావతి పోశెట్టి,అందె వెంకట గిరి, బరిగేడి మల్లేష్,డా,, రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా 41వ సారి రక్త దానం చేసిన గొల్లపెల్లి నరేష్



**విజేత, చొప్పదండి :** హైదరాబాదు కేర్ ఆసుపత్రి లో ఉన్న గుండె సర్జరీ పెషేంట్ కి అత్యవసరంగా బి నెగటివ్ బ్లడ్ కావాలని సోషల్ యాక్టివిస్ట్, లయన్స్ క్లబ్ చొప్పదండి మెంబర్ గొల్ల పెల్లి నరేష్ కి సమాచారం అందిచగా,నరేష్ హైదరాబాద్ వెళ్లి రక్త దానం చేయడం జరిగింది. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా 41 వ సారి రక్త దానం చేయడం అనేది మహిళా లోకానికి తన వంతుగా ఒక గౌరవం అని నరేష్ తెలిపారు. అత్యవసర సమయంలో ఎప్పుడూ ముందు ఉంటూ రక్త దానం చేస్తూ ఇతరులను రక్తం ఇవ్వడానికి మోటి వేట్ చేస్తూ ఉంటానని అన్నారు.ఈ సందర్బంగా నరేష్ మాట్లాడుతూ ఆపద సమయంలో ఎవరికైనా బ్లడ్ అవసరంఉంటే రక్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ప్రాణం కాపాడాలి అని కోరారు.

## మహేశ్వరంలో నాగచైతన్య బ్యాంబు మర్చంట్ ను ప్రారంభించిన

మేస్త్రీ యూనియన్ అధ్యక్షుడు స్వర్ణ గంటి చంద్రయ్య, మాస్టర్ దానప్ప గారి నాగచైతన్య







**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ ఎదురుగా నాగచైతన్య బ్యాంబు మర్చంట్ మేస్త్రి యూనియన్ అధ్యక్షులు చంద్రయ్య, ప్రారంభించిరు, ప్రొపెరేట్ దానప్ప గారి యాదగిరి ని అభినందించారు, మేస్త్రిగా పనిచేస్తున్న యాదగిరి, మాలో ఒకడు అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు, యాదగిరి అంచలంచెలుగా ఎదుగుతూ మరింత అభివృద్ధి చెందాలని కోరారు, అనంతరం ప్రోపరేటర్ యాదగిరి మాట్లాడుతూ మేస్త్రీలకు ఇంటి యజమానులకు అనుకూలంగా మావద్ద అన్ని రకముల తడుకలు, సర్వే కర్రలు, బొంగు కర్రలు, స్టాండ్లు, లభించనున్నాయి, అన్ని రకములైన పందిరిలు వేయగలము, అని ప్రోపరేటర్ గానప్ప గారి యాదగిరి , తెలిపారు, ఆర్డర్లపై గోవా కట్టెలు తడకలు బొంగు కర్రలు సప్లై చేయబడును అందరికీ అందుబాటులో ఉండే ధరలకు సప్లై చేయబడును మావద్ద కొబ్బరి బొండం లభించును నాగచైతన్య బ్యాంబు మర్చంట్ ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు నాలుగో వార్డ్ మెంబర్ స్వర్ణకంటి సంజీవ, దండు పెంటయ్య, రవి,రమేష్, కటికల శంకర్, స్వామి, లక్ష్మయ్య, ప్రకాష్, మహేందర్, రవి, లక్ష్మయ్య, నరేష్, పవన్, శ్రీకాంత్, నాగ చైతన్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు,

## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం



**విజేత, కుత్బుల్లాపూర్ :-** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు పారిశెట్టి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల 32వ డివిజన్ వెంకటేశ్వర పల్లెవగన్ ప్రాంతంలోని జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులకు శాలువాలతో సన్మానం చేసి, కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళల సేవలను కొనియాడుతూ పారిశెట్టి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని తెలిపారు. వారి కృషి వల్లే నగరం శుభ్రంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ కిష్టకరణ్, కమిటీ సభ్యులు సీత, సీతారాం, దినేష్, బాజీ సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన శివంపేట గ్రామ సర్పంచ్!

రాజీపేట వెంకటేశ్వర్ ముదిరాజ్!!



**విజేత, శివంపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాతృమూర్తులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని శివంపేట గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ఒక మహిళ అమ్మ ప్రస్థానం నుండి అర్ధాంగిగా అంటే భార్య స్థానం వరకు మోయలేనంత మోస్తుంది ఒక స్త్రీ భార్యగా ఈ ప్రపంచ సృష్టికి మూలం మహిళ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే అది ఒక వేడుక కాదు అది మన అందరి బాధ్యతగా భావించుదాం ఒక మహిళా అమ్మగా లాలిస్తుంది అక్కగా బాధ్యత తెలియజేస్తుంది చెల్లిగా ఆప్యాయత అనురాగం పంచుతూ అందరినీ ఆదరిస్తుంది మన సమాజంలో మహిళల పాత్ర కీలక మనీ మహిళలు పురుషులతోపాటు సమానంగా రాణించాలని ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని శివంపేట గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ఆకాంక్షించారు.

## స్త్రీ మూర్తులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు సర్పంచ్ నవీన్



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఆధ్వర్యములో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని , మహిళా లను ఘనంగా సన్మానించి, మహిళలందరి తో కలిసి కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు,. ఈ కార్యక్రమములో సర్పంచ్ మునగపాటి నవీన్, మాట్లాడుతూ మహిళలు లేనిదే సృష్టి లేదు ప్రతి మహిళ తన కుటుంబం కోసం అహర్నిశలు కృషి చేస్తూ తన తమ జీవితాలను తమయొక్క చిన్న చిన్న సంతోషాలను కూడా త్యాగం చేస్తూ తమ కుటుంబం కోసం పాటుపడుతుంది. అందుకే మహిళలు ఇంటికి దీపం ఇల్లాలు నానుడి ఉందని తెలిపినారు . అందువలన అందరం మహిళలను గౌరవించి ,కాపాడుకోవాలని తెలిపినారు.ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ జోరల రమేష్, మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్ ,మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం,వార్డు సభ్యులు టింగ్లికర్ బేబీ , పొల్కంసునీత,అవులకడి కిష్టమ్మ , స్వర్ణగంటి సంజీవ ,షేక్ అజమ్ , కాడమోని స్వాతి,వత్తుల శాలిని,కాకి పరమేష్,దిద్దెల శ్రీశైలం,ఆకుల వీరబాబు,సున్నం స్వప్న , జటావత్ రుకేష్, రెవెల్లె చంద్రమౌళి, నాయకులు కర్రోళ్ళ చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,కావలి చంద్రయ్య పంచాయతీ కార్యదర్శి సుజాత , గ్రామ పంచాయతీ సిబ్బంది ,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా దినోత్సవం

మహిళా ఆరోగ్య సంక్షేమ కోసం క్యాన్సర్, హెచ్ఐవి వ్యాక్సిన్ ప్రారంభించిన

మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్





**విజేత మహేశ్వరం :** గ్రామపంచాయతీ మహేశ్వరం మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు భారత ప్రభుత్వం మహిళల ఆరోగ్యం వారి సంక్షేమం కోసం గర్భాశయ క్యాన్సర్ నివారించడానికి ఉచిత హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ప్రారంభించరు. ఈ కార్యక్రమములో సర్పంచ్ మునగపాటి నవీన్, మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇట్టి కార్యక్రమం మహిళలకు ఆరోగ్య విషయములో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఒక వరం లాంటిదని , అందువలన గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలు అందరు హెచ్ పి వి టీకా తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ వ్యాక్సిన్ ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల పి హెచ్ ఎస్ సి సెంటర్ యందు ఈ కార్యక్రమం 3 నెలల పాటు కొనసాగుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు టింగ్లికర్ బేబీ , పొల్కంసునీత,అవులకడి కిష్టమ్మ , స్వర్ణగంటి సంజీవ,కదామోని స్వాతి , వత్తుల శాలిని , కాకీ పరమేష్, దిద్దెల శ్రీశైలం,ఆకులవీరిబాబు,సున్నం స్వప్న , జటావత్ రుకేష్ రెవెల్లె చంద్రమౌళి, ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్, సిహెచ్ ఇంచార్జ్ సిద్ధిక్ ,పీహెచ్ మెడికల్ ఆఫీసర్స్,పీహెచ్ స్టాఫ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహాలలో వేరు చేసిన వ్యర్థాలు సేకరిస్తూ ప్రచారం చేస్తున్న సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి





**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామపంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గృహ స్థాయిలో 100% వేరు చేసిన వ్యర్థాలు సేకరిస్తూ గృహాలలో తడి చెత్త పొడి చెత్త ను వేరు చేసే పద్ధతిని గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తూ వ్యర్థాలను సేకరిస్తున్న మూకమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి.గృహాల నుండి సేకరించిన వ్యర్థాలను సేంద్రియ ఎరువు తయారు చేసే స్థలాలు కంపోస్ట్ షెడ్ల దగ్గర తీసుకెళ్లి పోయడం జరిగింది. అనంతరం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.గ్రామాలలో ప్రతి ఒక్కరు కూడా తన ఇంటి ఆవరణలో ఉన్నటువంటి వ్యర్థాలను రెండు భాగాలుగా తడి చెత్త పొడి చెత్త గా వేరు చేసి సంచులలో లేక బుట్టలలో ఉంచి పంచాయతీ ట్రాక్టర్ గ్రామాలలో వచ్చినప్పుడు ట్రాక్టర్ లో పొయ్యాలని వివరించారు.వేరు చేసి వ్యర్థాలను డంపింగ్ షెడ్ల దగ్గర తీసుకెళ్లి సేంద్రియ ఎరువు తయారు చేయడానికి ఉపయోగిస్తామని ప్రజలకు తెలియజేశారు.తయారుచేసిన సేంద్రియ ఎరువును పంచాయతీ రైతులు వ్యవసాయ పొలాలలో పంటలకు ఎరువుగా ఉపయోగించి పంటలు పండించాలని రైతులకు కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రవ్వ వసంత హెల్త్ వర్కర్ గడ్డం రాములమ్మ వార్డు మెంబర్ కోర్సా శ్రీకృష్ణ,గ్రామస్తులు కోర్సా పాపారావు గ్రామ యువకులు రవ్వ రాంబాబు మడకం నవీన్ ప్రకాష్ మరియు పంచాయతీ సిబ్బంది కొంద్రం శ్రీను గడ్డం వెంకటేష్ కుంజా నగేష్ సున్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**విజేత ఇల్లంతకుంట :** మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఎస్సై సిరిసిల్ల అశోక్, సర్పంచ్ మామిడి రాజులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు అయినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఆకాశంలో, అవనిలో సగభాగమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను మహిళలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మొదలుకొని రాష్ట్రపతి వరకు నేడు దేశంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. అందరూ రెండు చేతులతో పని చేస్తే నేడు మహిళలు ఆరు చేతులతో పనిచేస్తూ ఆదిపరాశక్తులుగా గుర్తింపు పొందారన్నారు. మహిళలపై ప్రభుత్వాలకు నమ్మకం బాగా ఏర్పడడం వల్లనే ఎంత కావాలన్నా మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు క్రీడలలోను మహిళలు రాణించడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్న తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవడం వారి సహనానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. తొలుత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయినీలు సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, శ్రీనివాస్, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, రాజులతోపాటు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి : ప్రత్తిపాటి







**విజేత చిలకలూరిపేట :** గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు రాజకీయాల్లో మహిళల క్రియాశీలకతతోనే ప్రగతి సాధ్యం. ఆస్తిహక్కు, ప్రత్యేక మహిళా విశ్వవిద్యాలయం నిర్ణయాలతో ఎన్టీఆర్ మహిళా పక్షపాతిగా పేరొందారు. తెలుగు మహిళల శక్తియుక్తుల్ని ప్రపంచానికి పరిచయం చేసిన నాయకుడు చంద్రబాబు 2024 ఎన్నికల్లో మహిళలు కసితో పనిచేసినందునే కూటమికి తిరుగులేని విజయం దక్కింది ఒయాసిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి పేద మహిళలు, విద్యార్థినులకు సంస్థ సమకూర్చిన కుట్టుమిషన్లు, సైకిళ్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి. రాష్ట్రప్రగతి మరింత వేగం పుంజుకోవాలంటే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, ఆ ఆలోచన సాకారం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒయాసిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాల్లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రత్తిపాటి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ సమకూర్చిన కుట్టుమిషన్లు, సైకిళ్లను ప్రత్తిపాటి స్వయంగా మహిళలకు, విద్యార్థినులకు అందచేశారు. అనంతరం సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

**2029 నాటికి చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది..**

2029 ఎన్నికల్లో చట్టసభల్లో సీట్ల సంఖ్య పెరగనున్నందున మహిళలకు ఎక్కువ అవకాశాలు లభిస్తాయని, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లు 33 శాతానికి పెంచడపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగితేనే అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మహిళల భాగస్వామ్యం లేని రంగంలేదని, అన్నిరంగాల్లో వారి పనితనం పెరగడం నిజంగా దేశానికే గర్వకారణమన్నారు. ఆస్తిహక్కు.. ప్రత్యేక మహిళా విశ్వవిద్యాలయంతో ఎన్టీఆర్ మహిళాపక్షపాతిగా పేరొందారు తెలుగు మహిళల శక్తియుక్తుల్ని ప్రపంచానికి పరియం చేసిన నాయకుడు చంద్రబాబు స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగింటి ఆడబిడ్డలను ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా ముందుకొచ్చేలా ప్రోత్సహించారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం ఆయనలోని మహిళాపక్షపాతానికి నిదర్శనమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తెలుగు మహిళలు, యువతుల శక్తియుక్తులను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తెలుగు మహిళలు కసితో పనిచేయబట్టే 2024 ఎన్నికల్లో కూటమికి తిరుగులేని విజయం దక్కిందన్నారు. అమరావతి ఉద్యమంలో మహిళలు పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. డ్వాక్రా మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన ఏకైక నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తెలుగుదేశం, ఎన్టీఆర్, చంద్రబాబులు తెలుగు మహిళల సంక్షేమానికి చేసిన కృషి, మరేపార్టీ ఏ నాయకుడు చేయలేదన్నారు.

**ఒయాసిస్ సేవలు వెలకట్టలేనివి.. మహిళల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్**

ఒయాసిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకురాలు శ్రీమతి కందిమళ్ల జయమ్మ మహిళల అభ్యున్నతికి చేస్తున్న కృషి, సంస్థ తరుపున అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ప్రత్తిపాటి కొనియాడారు. 11 మంది సభ్యులతో ప్రారంభమైన ఒయాసిస్ సంస్థ నేడు 180 మంది సభ్యులతో సేవాకార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళా కార్యక్రమాలకు అనువుగా ఉండేలా ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ లావు రుద్రమదేవి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమల్ల జయమ్మ, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, ఒయాసిస్ వెల్ఫేర్ కార్యదర్శి విజయ లక్ష్మి, కూటమి నాయకులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే చంద్రబాబు దృఢ సంకల్పం : ప్రత్తిపాటి







**విజేత చిలకలూరిపేట :** 2025-26లో లక్షమందిని, 2026-27లో 5 లక్షలమందిని పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్న ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా మహిళలు తమ ఆలోచన, పనితీరు మెరుగుపరుచుకోవాలి చట్టసభల్లో 33% రిజర్వేషన్ల అమలుతో భవిష్యత్ లో డ్వాక్రా సభ్యులూ ఎమ్మెల్యేలు అవుతారు స్వయం సహాయక సంఘాల మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని 116 సంఘాలకు రూ.22.33 కోట్ల విలువైన నగదు చెక్కులు అందచేసిన ప్రత్తిపాటి ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందించిన ప్రత్తిపాటి. కూటమిప్రభుత్వం తీసుకొచ్చే లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర ఆదాయం పెరిగి.. స్త్రీ శిశు సంక్షేమం రెట్టింపవుతుందని, రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని భవిష్యత్ లో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి విరివిగా వినియోగించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి స్పష్టంచేశారు. స్వయం సహాయకసంఘాల ఆధ్వర్యంలో డీ ఆర్ డీఏ విభాగం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఏ.ఎమ్.జీ ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి, తొలుత మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన 22.33 కోట్ల విలువైన స్వయం సహాయక రుణాల నగదుచెక్కుల్ని 116 సంఘాలకు అందచేశారు. అనంతరం ప్రత్తిపాటి ఎస్.హెచ్.జీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమం తర్వాత మీడియాతో మాట్లాడారు. 2025-26లో లక్షమంది మహిళల్ని పారిశ్రామికవేత్తల్ని చేయాలని, 2026-27 నాటికి ఆ సంఖ్యను 5 లక్షలకు పెంచాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్ర స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి సభ్యురాలు ఎంతో పారదర్శకంగా, నిజాయితీతో వ్యవహరించాలని, నియోజకవర్గంలో 4,013 గ్రూపులున్నాయని, ప్రతి సభ్యురాలు పారిశ్రామికవేత్తగా ఎదిగేలా ఆలోచ చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వం ఇంటికో మహిళా పారిశ్రామికవేత్త నినాదంతో ముందుకు వెళ్తున్న నేపథ్యంలో ఏ విధంతా తాము తమను మెరుగుపరుచుకుంటే పారిశ్రామికవేత్తలుగా మారతామో సభ్యురాళ్లు ఆలోచించుకోవాలన్నారు. ప్రతి సభ్యురాలికి ప్రభుత్వ పథకాలు.. నిర్ణయాలపై సరైన అవగాహన ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పుచేస్తే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.

**భవిష్యత్ లో డ్వాక్రా సభ్యులు కూడా ఎమ్మెల్యేలు అవుతారు..**

చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు మహిళల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని, భవిష్యత్ లో చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేయనున్నారని ప్రత్తిపాటి చెప్పారు. స్థానిక సంస్థలకే పరిమితమైన మహిళా రిజర్వేషన్ ను కూటమిప్రభుత్వం చట్టసభలకు కూడా వర్తింపచేయనుందని, 2029 ఎన్నికల్లో ఇది తప్పకుండా అమలవుతుందని, డ్వాక్రా సభ్యులు కూడా ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశాలున్నాయన్నారు. రాష్ట్ర ప్రగతిలో స్త్రీలకు కూడా సరిసమాన ప్రాధాన్యత ఉందని, ఈ ప్రభుత్వం వచ్చాకే ఆడబిడ్డలకు నిజమైన స్వేచ్ఛా, ఆర్థిక స్వాతంత్ర్యం లభించాయన్నారు. డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 953 మంది యువతులకు కానిస్టేబుల్ ఇచ్చిందన్నారు. ప్రతి రంగంలోనూ మహిళల ప్రాధాన్యత, ప్రాతినిధ్యం బాగా పెరిగాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నన్నపనేని టరీష్ యొక్క తండ్రి నన్నపనేని శ్రీనివాసరావును ను పరామర్శించిన పత్తిపాటి





**విజేత గణపవరం :** చిలకలూరిపేట స్థానిక గణపవరం గ్రామంలోని జిల్లా తెలుగు యువత నాయకులు నన్నపనేని టరిష్ తండ్రి నన్నపనేని శ్రీనివాసరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి అస్వస్థకు గురైన సంగతి అందరికీ తెలిసినదే.నన్నపనేని శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గణపవరంలోని వారి స్వగ్రామమునకు వెళ్లి శ్రీనివాసరావు పరామర్శించి వారికి మానసిక స్థైర్యాన్ని, మనో ధైర్యాన్ని నింపారు .శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ తరుపున అంకితభావంతో చక్కగా పనిచేస్తున్నటువంటి నాయకులు బైక్ ప్రమాదంలో గాయపడడం బాధాకరమైన విషయమని వారు త్వరగా కోలుకోవాలని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని భగవంతుని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు.వారితోపాటు గ్రామ అధ్యక్షులు కెల్లంపల్లి అచ్చయ్య ,పెదవల్లి రామయ్య , కూరపాటి నరసరాజు , కాట్రు రత్తయ్య, తొట్టెంపూడి శ్రీనివాసరావు, జొన్నలగడ్డ వంశీ, షేక్ హుస్సేన్,నన్నపనేని శ్రీను (టీవీఎస్ ), కిషోర్, తుబాటి శివకృష్ణ, సుధీర్ ఉన్నారు.

# మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు





**విజేత,బాల్కొండ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని మిషన్ భగీరథ వల్ల కుళాయిల వల్ల రావలసిన నీరు అపరిశుభ్రంగా రావటం వలన గ్రామపంచాయతీ సిబ్బంది బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్, ఉప సర్పంచ్ గాండ్ల రాజేందర్,మిగతా వార్డ్ నెంబర్లు ఫిల్టర్లు అయ్యే దగ్గరకు వెళ్లి పరిశీలించగా నిర్వాహణ లోపం వల్ల మిషన్ భగీరథ నీరు అపరిశుభ్రంగా,వాసనతో వస్తోందని,నీటి ట్యాంకులు సక్రమంగా శుభ్రం చేయడం లేదని ,పైపులైన్లలో లీకేజీలు, నిరంతర సరఫరా లేకపోవడం వల్ల కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి అని మా బాల్కొండ ప్రజలు తెలపడంతో సమస్య పరిష్కారానికి గ్రామ పంచాయతీ పాలక వర్గం స్వయంగా మిషన్ భగీరథ ప్లాంట్ కి స్వయంగా వెళ్లి నీటిని పరిశీలించటం జరిగింది. ఇప్పటికైనా నీటిని సక్రమమైన పద్ధతిలో ఫిల్టర్ చేయాలని పైపులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని గ్రామపంచాయతీ పాలకమండలి మిషన్ భగీరథ అధికారులకు వివరించడం జరిగింది.

# వంట గ్యాస్ పై 60, కమర్షియల్ గ్యాస్ పై 115 పెంపు సీపీఎం నిరసన



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమరంభీం అసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్లోని అంబేద్కర్ చౌక్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో వంట గ్యాస్ పై 60, కమర్షియల్ గ్యాస్ పై ?115 పెంపును నిరసిస్తూ నిరసన చేపట్టారు. జిల్లా కార్యదర్శి కూషణ రాజన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని విమర్శించారు. ప్రజలపై భారం మోపే నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అనంతారంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళలను సన్మానించిన సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం



**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామపంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు,మహిళా సంఘాల సభ్యులను ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళలేనని,మహిళ లేనిదే సృష్టి లేదన్నారు.సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.మహిళలు విద్య,ఉద్యోగం,రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.మహిళలు ఆర్థికంగా,ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.మహిళల సాధికారతతోనే సమాజం మరింత బలోపేతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు

## హెల్పింగ్ హాండ్స్ సభ్యులు సహకారంతో







**అక్షర విజేత దేవరపల్లి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ సమవేశంలో హెల్పింగ్ హాండ్స్ శ్రీ బొల్లిన గంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్నగూడెం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని దేవరపల్లి మండలం కృష్ణం పాలెం గ్రామం కండవల్లి శిరీష ఇంటి వద్ద మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య నిర్ణయం తీసుకోగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు 70% రాయితీలో స్కూల్ యూనిఫామ్లు లను కుట్టుకోలు ఆర్థిక సహాయాన్ని అందించాలని మహిళలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ తిరుపతి, ప్రసాదు, గ్రేసీ, శివకుమారి, ఇందిరా, మెంటే మురళీకృష్ణ, చంద్రశేఖర్, వెంకన్న, పెద్దిరాజు, గన్ని రాజు, ట్రైనర్ దుర్గ భవాని, తదితరులు పాల్గొన్నారు.

# ‘ప్రేమకు థ్యాంక్స్’.. త్రిషను చూసి ఫిదా అవ్వాల్సిందేనా?



**తాజాగా ఆమె చీరకట్టులో దిగిన ఫోటోలు షేర్ చేయగా.. అవి ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి.**



సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో కొన్నేళ్లుగా తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరిస్తున్న స్టార్ అండ్ సీనియర్ హీరోయిన్ త్రిష కృష్ణన్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషల్లో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్ గా క్రేజ్ సంపాదించుకున్న త్రిష.. ఇప్పటికీ అదే గ్లామర్ తో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా త్రిష ఎంతో యాక్టివ్ గా ఉంటారు. తరచూ తన ఫోటోలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ ట్రెండింగ్ లో నిలుస్తుంటారు. తాజాగా ఆమె చీరకట్టులో దిగిన ఫోటోలు షేర్ చేయగా.. అవి ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. క్రీమ్ కలర్ పట్టుచీరలో త్రిష కనిపించిన ఆ ఫోటోలు అభిమానులను, సినీ ప్రియులను ఫిదా చేస్తున్నాయి. వ్యక్తిగతంగానే కాదు వృత్తిగతంగానూ రియలైజేషన్! ాుఅజవతీఅంవఏవత్ ఆ పిక్స్ ను షేర్ చేస్తూ “ఎల్లప్పుడూ నా అభిమానులుగా ఉండి నాకు ప్రేమ చూపిస్తున్నందుకు ధన్యవాదాలు” అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు. త్రిష ధరించిన క్రీమ్ కలర్ పట్టుచీరకు గ్రీన్ కలర్ స్టోన్స్ తో ఉన్న నెక్ సెట్ మరింత అందం తీసుకొచ్చింది. ఏదేమైనా సింపుల్ మేకప్, చిన్నపాటి చిరునవ్వుతో త్రిష మెరిసిపోయారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. అయితే త్రిష ఆ ఫోటోలు దిగిన సందర్భం కూడా ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రముఖ తమిళ సినీ నిర్మాత, వ్యాపారవేత్త సురేష్ తనయుడి వివాహ రిసెప్షన్ గురువారం చెన్నైలో ఘనంగా జరిగింది. ఆ వేడుకకు త్రిష హాజరవ్వగా.. రిసెప్షన్ కు వెళ్లే ముందు రెడీ అయిన సమయంలో తీసుకున్న ఫోటోలనే ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం విశేషం. ‘ఎస్.సరస్వతి’ మూవీ రివ్యూ అదే వేడుకకు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. ఆ ఫంక్షన్ కు త్రిష, ప్రముఖ నటుడు విజయ్ తో కలిసి ఒకే కారులో వెళ్లారని కొన్ని గంటలుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారికంగా ఎలాంటి సమాచారం లేకపోయినా, నెటిజన్లు మాత్రం డిస్కస్ చేసుకుంటున్నారు. దీంతో త్రిష షేర్ చేసిన ఫోటోలు మరింత హాట్ టాపిక్ గా మారాయి. కాగా.. చీరలో త్రిష కనిపించిన ప్రతీసారి ఆమె ప్రత్యేకమైన స్టైల్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. పట్టుచీరలోనైనా, కాటన్ చీరలోనైనా, లైట్ కలర్ డిజైనర్ చీరల్లోనైనా తనదైన అందంతో మెరిసిపోతారు. సాధారణ అవుట్ ఫిట్స్ అయినా త్రిషకు బాగా సెట్ అవుతాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. దాదాపు ఇరవై సంవత్సరాలుగా సినీ రంగంలో కొనసాగుతున్న త్రిష, ఇప్పటికీ అదే క్రేజ్ తో ప్రేక్షకులను అలరిస్తుండటం ఆమె స్పెషలిటీగా చెప్పుకోవాలి.

# పవన్ కళ్యాణ్ అంత సైలెంట్ గా మాట్లాడారా?

**పవన్ లీడ్ రోల్ లో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీని తెరకెక్కిస్తున్న హరీష్ శంకర్.. ఓ ఇంటర్వ్యూలో ఆయన కోసం మాట్లాడారు.**

టాలీవుడ్ పవర్ స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైలెంట్ గా మాట్లాడారా? మామూలుగా అలానే మాట్లాడుతారా? ఇప్పుడిదే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. సాధారణంగా సభల్లో అగ్రెసివ్ గా మాట్లాడే పవన్ కళ్యాణ్ నిజ జీవితంలో మాత్రం చాలా సైలెంట్ గా మాట్లాడతారని డైరెక్టర్ హరీష్ శంకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పడంతో అంతా డిస్కస్ చేసుకుంటున్నారు. పవన్ లీడ్ రోల్ లో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీని తెరకెక్కిస్తున్న హరీష్ శంకర్.. ఓ ఇంటర్వ్యూలో ఆయన కోసం మాట్లాడారు. బయట పబ్లిక్ మీటింగ్స్ లో, రాజకీయ సభల్లో ఆయన చాలా ఉత్సాహంగా, గట్టిగా మాట్లాడే పవన్.. సెట్స్ లో లేదా సాధారణంగా మాట్లాడేటప్పుడు మాత్రం చాలా నెమ్మదిగా, తక్కువ సౌండ్ తో మాట్లాడతారని హోస్ట్ అడిగిన ఓ ప్రశ్నకు ఆన్సర్ గా చెప్పారు. వ్యక్తిగతంగానే కాదు వృత్తిగతంగానూ రియలైజేషన్! ాుఅజవతీఅంవఏవత్ “మామూలుగా ఆయన మాట్లాడితే వినిపించడమే కష్టం. ఆయన ఏమన్నారో అర్థం చేసుకోవాలంటే దగ్గరగా వెళ్లి వినాలి. కొన్నిసార్లు సర్.. సర్ అంటూ ముందుకు వెళ్లి అడగాల్సి వస్తుంది. లేకపోతే మాటలు సరిగ్గా వినిపించవు” అని హరీష్ శంకర్ నవ్వుతూ వివరించారు. అంతేకాదు, కొన్నిసార్లు పవన్ కళ్యాణ్ చెప్పింది సరిగ్గా వినిపించకపోవడంతో మళ్లీ అడగాల్సి వస్తుందని కూడా చెప్పారు. కానీ మళ్లీ మళ్లీ అడగడం వల్ల కొంచెం టెన్షన్ కూడా వస్తుందని సరదాగా వ్యాఖ్యానించారు. ఏమైనా అనుకుంటారేమోనని అనిపిస్తుందని అన్నారు. అయితే హరీష్ శంకర్ కామెంట్స్ వైరల్ అవ్వడంతో.. సోషల్ మీడియాలో అనేక మంది నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు. చాలా మంది అభిమానులు పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం గురించి కొత్త యాంగిల్ ను తెలుసుకున్నామని అంటున్నారు. ‘ప్రేమకు థ్యాంక్స్’.. త్రిషను చూసి ఫిదా అవ్వాల్సిందేనా? స్టేజ్‌పై అగ్రెసివ్ గా కనిపించే ఆయన, వ్యక్తిగతంగా మాత్రం ఎంతో స్మూత్ అండ్ స్లోగా మాట్లాడతారనే విషయం ఆసక్తికరంగా ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇంకొందరు అభిమానులు అయితే ఇది పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వానికి సరిపోయే విషయమేనని చెబుతున్నారు. సాధారణంగా ఆయన చాలా లోతుగా ఆలోచించే వ్యక్తి కావడంతో కొన్నిసార్లు మాటలు తక్కువగా మాట్లాడుతారని, అందుకే నెమ్మదిగా మాట్లాడటం సహజమేనని పేర్కొంటున్నారు. మరోవైపు ఇంకొంతమంది నెటిజన్లు మాత్రం రాజకీయ సభల్లో కనిపించే ఆయన శైలి, వ్యక్తిగత మాట తీరు మధ్య తేడా ఉండటం సహజమని అంటున్నారు. ఇదిలా ఉంటే.. ఉస్తాద్ భగత్ సింగ్ పై ఇప్పటికే అభిమానుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే పవన్, హరీష్ కాంబినేషన్ లో వచ్చిన గబ్బర్ సింగ్ భారీ విజయాన్ని సాధించడంతో ఉస్తాద్ విషయంలో సేమ్ రిపీట్ అవుతుందని అంతా ఆశిస్తున్నారు. మరి ఆ సినిమా ఎలాంటి విజయం అందుకుంటుందో అంతా వేచి చూడాలి.

## మనోజ్ ‘డేవిడ్ రెడ్డి’ బ్యూటీ.. స్పెషల్ వెపన్ తో ఇలా..

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం డేవిడ్ రెడ్డి. దర్శకుడు హనుమరెడ్డి యక్కంటి తెరకెక్కిస్తున్న ఆ మూవీ స్వాతంత్ర్యానికి ముందు జరిగిన సంఘటనల నేపథ్యంతో పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఓ ధైర్యవంతుడైన యోధుడి కథను సినిమాలో చూపించనున్నారు. అయితే సినిమాలో హీరోయిన్ గా కోలీవుడ్ చిత్రం ప్రిన్స్ ద్వారా మంచి గుర్తింపు పొందిన నటి మరియా ర్యబోషప్క నటిస్తోంది. తాజాగా ఆమె ఫస్ట్ లుక్ ను మేకర్స్ సోషల్ మీడియాలో విడుదల చేశారు. అందులో మరియా స్పెషల్ డ్రెస్, క్యాప్ ధరించి వింటేజ్ కార్ ముందు నిల్చున్నట్లు కనిపించారు. చేతిలో ఒక ప్రత్యేక ఆయుధంతో కనిపిస్తూ ఆమె పాత్ర కూడా కథలో ముఖ్యంగా ఉండబోతుందని పరోక్షంగా వెల్లడించారు. ాుఅజవతీఅంవఏవత్ మరియా లుక్ ఇప్పుడు ఆడియెన్స్ ను తెగ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా “ఆమె ప్రేమ మృదువైనది కాదు... క్రూరమైనది. క్రూరమైన యుగానికి స్వాగతం” అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ అట్రాక్ట్ చేస్తోంది. ప్రస్తుతం మరియా ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక సినిమాలో మంచు మనోజ్ బ్రిటిష్ దౌర్జన్యాలకు ఎదురు నిలిచిన యోధుడిగా ఆయన కనిపించనున్నారు. ఇప్పటికే రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేసిన మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్ అభిమానులను ఆకట్టుకుంది. ఆ పోస్టర్ లో ఆయన యోధుడి లుక్ లో కనిపించారు. 1897 నుంచి 1922 మధ్య జరిగిన కథాంశంతో సినిమా సాగుతుందని, చరిత్రలో బయటకు రాని కొన్ని సంఘటనలను, బ్రిటిష్ పాలనలో జరిగిన దారుణాలను కథలో చూపించనున్నట్లు మేకర్స్ తెలిపారు. స్వాతంత్ర్యం అడిగి కాదు, పోరాడి సాధించాలనే భావజాలంతో డేవిడ్ రెడ్డి పాత్రను దర్శకుడు తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా వార్ డాగ్ అనే బైక్ నిలవనుంది. దాదాపు 700 కిలోల బరువుతో ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఆ బైక్ కథలో కీలక పాత్ర పోషించనుంది. ఆ బైక్ మంచు మనోజ్ పాత్రకు మరింత పవర్ ఇచ్చేలా

# ట్రోలర్స్‌కి అవకాశం ఇవ్వని చైతూ థ్రిల్లర్!

**అయితే తాజాగా విడుదలైన నాగచైతన్య -వృషకర్మ- గ్లింప్స్ ఆ విమర్శలకు చెక్ పెట్టింది.**

గత కొంత కాలంగా పీరియాడిక్, మైథలాజికల్ టచ్‌తో పాటు కామెడీ హీరర్ నేపథ్యంలో రూపొందే సినిమాలకు గ్రాఫిక్స్ వర్క్ అన్నది ప్రధాన సమస్యగా మారింది. చాలా వరకు సినిమాలు గ్రాఫిక్స్‌పై ఆధారపడుతుండటంతో ప్రేక్షకులు కూడా ప్రతి సీన్‌ని పరీక్షగా చూస్తున్నారు. క్వాలిటీ ఏ స్థాయిలో ఉంది? అని ఆరాతీస్తున్నారు. దీంతో ఇటీవల విడుదలైన సినిమాల్లోని గ్రాఫిక్స్ ఆశించిన స్థాయిలో లేకపోవడంతో సోషల్ మీడియా వేదికగా ట్రోల్‌కు గురికావడం తెలిసిందే. మైథాలజీ నేపథ్యంలో రూపొంతున్న ఓ ఫాంటసీ మూవీ టీజర్‌పై కొన్ని నెలల క్రితం విమర్శలు వెల్లువెత్తాయి. వ్యక్తిగతంగానే కాదు వృత్తిగతంగానూ రియలైజేషన్! ాుఅజవతీఅంవఏవత్ స్టార్ హీరో సినిమాకు ఇలాంటి గ్రాఫిక్సా అంటూ అభిమానులు, సినీ లవర్స్ మేకర్స్‌తో పాటు దర్శకుడిని ట్రోల్ చేశారు. ఆ తరువాత హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాకు కూడా ఇదే తరహా విమర్శలు ఎదురయ్యాయి. ప్రతి సీన్‌లోనూ గ్రాఫిక్స్ లోపాలు కనిపించడం, పతాక ఘట్టాల్లోనూ నాణ్యాతా ప్రమాణాలు పాఠించకపోవడంతో ప్రేక్షకులు టీమ్‌పై విరుచుకుపడ్డారు. నెట్టింట ట్రోల్ చేస్తూ కామెంట్‌లు చేశారు. దీంతో అందరిలోనూ భయం మొదలైంది. గ్రాఫిక్స్ ప్రధానంగా సినిమాలు రూపొందిస్తున్న ప్రతి మేకర్ ఇప్పుడు వీఎఫ్ ఎక్స్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ట్రోల్స్ గురించి భయపడుతున్నారు. ‘ప్రేమకు థ్యాంక్స్’.. త్రిషను చూసి ఫిదా అవ్వాల్సిందేనా? తాజా పరిణామాల నేఫథ్యంలో ఇటీవల హీరో నిఖిల్ తను నటించిన -స్వయంభు- మూవీ వీఎఫ్ ఎక్స్ గురించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నిఖిల్ నటిస్తున్న -స్వయంభు-ఓ పీరియాడిక్ మూవీ. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ మూవీ టీజర్‌ని రిలీజ్ చేసిన సందర్భంలో నిఖిల్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో చర్చనీయాంశంగా మారి కొందరి అభిమానుల్ని ఆగ్రహానికి గురి చేశాయి. ‘ఎస్.సరస్వతి’ మూవీ రివ్యూ మా సినిమాలో ఎలాంటి ాూ× ని ఉపయోగించలేదన్నాడు. అంతే కాకుండా ఇటీవల విడుదలైన సినిమాల మాదిరిన ాూ× ని వాడలేదని నెటిజన్ చేసిన ట్వీట్‌ని లైక్ చేయడంతో అసలు గొడవ మొదలైంది. ఇటీవల విడుదలైన సినిమాపై కావాలనే నిఖిల్ ఈ వాఖ్యలు చేశాడని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ప్రొడ్యూసర్ డైరెక్టర్‌గా మారి ర ూ పొం ది ం చి న -నాగబంధం- మూవీని ట్రోల్స్ చేశారు. దీంతో భారీ సినిమాల వీఎఫ్ ఎక్స్‌పై పెద్ద రచ్చే జరిగి చర్చకు దారితీసింది. ాశ్రీంశీ =ముఃు - రిజల్ట్ కావాలంటే రిస్క్ తీసుకోవాల్సిందే! అయితే తాజాగా విడుదలైన నాగచైతన్య -వృషకర్మ- గ్లింప్స్ ఆ విమర్శలకు చెక్ పెట్టింది. సినిమాలోని కంటెంట్, ఆసక్తికరమైన విజువల్స్ ప్రతి ఒక్కరిని కట్టిపడేశాయి. కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉండటం, అందుకు తగ్గట్టుగా ఆసక్తిని రేకెత్తించే సీన్‌లు, దాన్ని హైలైట్ చేస్తూ వీఎఫ్ ఎక్స్ ఉండటంతో -వృషకర్మ-పై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. కంటెంట్ బలంగా ఉంటే ఆడియన్స్ దృష్టి గ్రాఫిక్స్ వైపు వెళ్లదని ఈ సినిమా నిరూపించిందని కామెంట్‌లు చేస్తున్నారు. చైతూ క్యారెక్టర్‌ని మలిచిన తీరు, కథ, కథనాలపై ఆసక్తిని రేకెత్తిస్తూ ఇంటెన్సిటీతో సాగే సన్నివేశాలు సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నాయని, ఎన్నాళ్లకు చైతూ తన స్థాయికి తగ్గ కథని ఎంచుకున్నాడని ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజా ప్రశంసల నేపథ్యంలో -వృషకర్మ- ట్రోలర్స్‌కి ఎలాంటి అవకాశం ఇవ్వలేదని, పర్‌ఫెక్ట్ విజువల్స్‌తో ఆకట్టుకుని అందరిని ఆకట్టుకుంటోందని అక్కినేని అభిమానులు అంటున్నారు.



# ‘ఎస్.సరస్వతి’ మూవీ రివ్యూ తమిళ..




తెలుగు భాషల్లో మంచి నటిగా పేరు స్పందించిన వరలక్ష్మి శరత్ కుమార్ దర్శకురాలిగా - నిర్మాతగా మారి రూపొందించిన చిత్రం.. ఎస్.సరస్వతి.

‘ఎస్.సరస్వతి’ మూవీ రివ్యూ నటీనటులు: వరలక్ష్మి శరత్ కుమార్ - ప్రకాష్ రాజ్ - ప్రియమణి - జీవా - కిషోర్ - రావు రమేష్ - రాధిక శరత్ కుమార్ - నాజర్ - సప్తగిరి - మురళి శర్మ - తులసి తదితరులు

**సంగీతం: తమన్**

**ఛాయాగ్రహణం: ఎడ్విన్ సాకే**

**కథ - మాటలు: సాయిమాధవ్ బుర్రా**

**నిర్మాతలు: పూజ - వరలక్ష్మి స్క్రీన్ ప్లే**

**దర్శకత్వం**: వరలక్ష్మి శరత్ కుమార్ తమిళ.. తెలుగు భాషల్లో మంచి నటిగా పేరు స్పందించిన వరలక్ష్మి శరత్ కుమార్ దర్శకురాలిగా - నిర్మాతగా మారి రూపొందించిన చిత్రం.. ఎస్.సరస్వతి. ఇందులో ఆమే లీడ్ రోల్ కూడా చేసింది. ఈ రోజే తెలుగు - తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంతో వరలక్ష్మి ఏ మేర మెప్పించిందో తెలుసుకుందాం పదండి. ాుఅజవతీఅంవఏవత్

**కథ:** లక్ష్మి ఒక హాస్పిటల్లో నర్స్. ఆమె తన పన్నెండేళ్ళ కూతురు సరస్వతి కనిపించడం లేదంటూ.. తను చదివే స్కూల్లో గొడవకు దిగుతుంది. పోలీసులు రంగప్రవేశం చేస్తారు. కానీ ఆ స్కూల్లో ఆ పాప చదువుతున్నట్లు ఆధారాలు ఏమి దొరకవు. తర్వాత తన పాపను రేప్ చేసి చంపేశారని పోలీసులకు ఆమె పోలీసులకు చెప్తుంది. కానీ అందుకూ సాక్ష్యాలు ఉండవు. లక్ష్మి సమస్యను అర్థం చేసుకుని ఆమెకు న్యాయం చెయ్యడం కోసం.. తన కేసును వాదించడానికి సిద్ధం అవుతాడు రామానుజం (ప్రకాష్ రాజ్) అనే లాయర్. కానీ లక్ష్మి విచిత్ర ప్రవర్తన వల్ల రామానుజం ఇబ్బంది పడి.. ఆ కేసు నుంచి తప్పుకోవాలని అనుకుంటాడు. కానీ ఈ క్రమంలోనే రామానుజం కొన్ని సంచలన విషయాలు తెలుసుకుంటాడు. ఆ విషయాలు ఏంటి.. ఇంతకీ సరస్వతి ఏమైంది.. తనకు ఏం జరిగింది.. ఈ కేసు సంగతి చివరికి ఏమైంది అన్నది మిగతా కథ.

**కథనం - విశ్లేషణ:** చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల వార్తలు నిత్య కృత్యం అయిపోయాయి ఈ రోజుల్లో. అలాంటి అంశాల మీద జనాలను కదిలించాలో.. మంచి సందేశం ఇవ్వాలనో ఫిలిం మేకర్స్ ప్రయత్నించడంలో తప్పేమీ లేదు. కానీ కేవలం వార్తల్లో ఏం జరుగుతోందో అదే చూపించి గుండెల్ని మెలిపెట్టేస్తాం అంటే.. ఒక రివెంజ్ డ్రామాను నడిపించేసి నేరము-శిక్ష స్టయిల్లో కథను ముగిస్తాం అంటే థియేటర్లకు వచ్చి ఆ బాధను అనుభవించడానికి.. ఆ పరిష్కారంతో సంతృప్తి పడిపోవడానికి ప్రేక్షకులు సిద్ధంగా లేరన్నది పలుమార్లు రుజువవుతూనే ఉంది.. కొన్నేళ్ల ముందు.సాయిపల్లవి ప్రధాన పాత్రలో ఇలాంటి కథతోనే గార్గి అనే మంచి సినిమా తీసింది చిత్ర బృందం. సాయిపల్లవికి అవార్డులైతే వచ్చాయి కానీ.. ఆ సినిమాతో నిర్మాతలకు ఒనగూరిన ఆర్థిక ప్రయోజనం పెద్ద ఏమీ లేదు. సమాజానికి అవసరమైన విషయాలే అయినా సరే.. విపరీతమైన వేదనకు గురి చేసే ఇలాంటి అంశాల మీద ప్రేక్షకులు సినిమాలు చూడడానికి ప్రేక్షకులు అంతగా ఇష్టపడరన్నది కఠిన వాస్తవం. పైగా ఈ కథల్లో ఏదైనా కొత్తదనం చూపించి.. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అంశాలైనా ఉంటే ఓకే కానీ.. స్టీరియో టైపులో కథను నడిపిస్తే మరీ కష్టం. ఎస్.వరలక్ష్మి ఆ కోవకు చెందిన చిత్రమే. దర్శకురాలిగా తొలిసారి సినిమా తీస్తూ.. అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాల చుట్టూ తిరిగే కథను ఎంచుకుంది వరలక్ష్మి శరత్ కుమార్. ఆమె ఉద్దేశాలు మంచివే. ఇందులో కొన్ని సన్నివేశాలు బాగున్నాయి. అక్కడక్కడా గుండె తడి అవుతుంది. ఇవన్నీ ఓకే కానీ.. రెండు గంటల పాటు ప్రేక్షకులను వేదనకు గురి చేస్తూ సీరియస్ గా.. చాలా వరకు రొటీన్ గా నడిచే ఈ సినిమాను తట్టుకోవడం ఒకింత కష్టమే అవుతుంది. కథను ఆరంభించిన తీరు కొంచెం బిన్నంగానే ఉన్నా.. కొన్ని సన్నివేశాలు ఆసక్తి రేకెత్తించినా.. వరలక్ష్మి చేసిన లక్ష్మి పాత్ర మీద ప్రేక్షకులకు ఒక అంచనా రాగానే.. కథ మీద కూడా ఒక ఐడియా రాగానే.. అది ఎలా ముందుకు సాగబోతోందో.. ఎలా ముగియబోతోందో తెలిసిపోతుంది. కథలో వచ్చే మలుపు.. మిడిల్ పోర్షన్స్ వరకు ఎస్.వరలక్ష్మి మెప్పిస్తుంది. కానీ తర్వాత వచ్చే ఫ్లాష్ బ్యాక్.. ఆపై రివెంజ్ డ్రామా.. ముగింపు.. ఇవన్నీ సాధారణంగా అనిపిస్తాయి. ముందే అన్నట్లు చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల అంశాలను తెర మీద మరీ సుదీర్ఘంగా చర్చిస్తే.. తట్టుకోవడం మెజారిటీ ప్రేక్షకులకు కష్టమే. దాని వల్ల కూడా సినిమా చాలా భారంగా అనిపిస్తుంది. ఈ కథకు సైకలాజికల్ కోణాన్ని ఆపాదించడం కొంత ఆసక్తి రేకెత్తిస్తుంది. సినిమాలో కొత్తదనం అని చెప్పుకోదగ్గది ఆ పాయింటే. కానీ అందులో మర్మం విడిపోయాక ఎస్.సరస్వతిలో ఏ ప్రత్యేకతా కనిపించదు. రెండు గంటల తక్కువ నిడివే అయినా సరే.. పెద్ద సినిమా చూసిన ఫీలింగ్ కలుగుతుందంటే.. ఆసక్తి రేకెత్తించని కథనమే కారణం. ద్వితీయార్ధం పూర్తిగా ఒక టెంప్లేట్లో సాగిపోవడం.. చెప్పుకోదగ్గ మలుపులేవీ లేకపోవడం.. ఫ్లాష్ బ్యాక్.. కోర్టు రూం డ్రామా.. ఇవన్నీ కూడా సాధారణంగా సాగడంతో ఎస్.సరస్వతి చివరికి ప్రేక్షకులపై ఎలాంటి ప్రత్యేకమైన ముద్రా వేయదు. ఐతే కోర్టు నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లో కొన్ని మంచి డైలాగులు మాత్రం పడ్డాయి. అలాగే వరలక్ష్మి శరత్ కుమార్.. ప్రకాష్ రాజ్ పెర్ఫామెన్స్ కూడా ప్రేక్షకులను కొంత ఎంగేజ్ చేస్తుంది. వరలక్ష్మి అండ్ కో ప్రయత్నం మంచిదే కానీ.. అది ప్రేక్షకులకు రీచ్ అయ్యేంత ఆసక్తికరంగా అయితే లేదు. పింక్ తరహాలో బలంగా.. కొంచెం భిన్నంగా చెబితేనే ఇలాంటి కథల ప్రయోజనం నెరవేరుతుంది. అంతే తప్ప మంచి ఉద్దేశాలు మాత్రమే ఉంటే సరిపోదు.

**నటీనటులు:** వరలక్ష్మి శరత్ కుమార్ మంచి పెర్ఫామర్ అని కొత్తగా చెప్పాల్సిన పని లేదు.దర్శకురాలిగా తన తొలి చిత్రంలో మొత్తం భారాన్ని భుజాల మీద మోసే లీడ్ క్యారెక్టర్ చేసిందామె. కెరీర్లోనే ది బెస్ట్ అనదగ్గ పెర్ఫామెన్స్ ఇచ్చి మెప్పించింది వరలక్ష్మి. కొన్ని సన్నివేశాల్లో ఆమె నటన కన్నీళ్లు తెప్పిస్తుంది. ఐతే నడి వయస్కురాలిగా ఆమె లుక్ అదీ బాగానే కుదిరింది కానీ.. పెళ్లి కాని యువతిగా కనిపించినపుడు మాత్రం తన అప్పీయరెన్స్ అంత బాగా లేదు. వరలక్ష్మి మంచి ఎఫర్టే పెట్టినప్పటికీ.. తన తెలుగు డబ్బింగ్ కూడా అంత బాగా లేదు. చాలా పదాలను తమిళ స్టయిల్లోనే పలికింది. ప్రకాష్ రాజ్.. వరలక్ష్మికి దీటైన పాత్రలో నటించి మెప్పించారు. చాన్నాళ్ల తర్వాత ఆయనకు మంచి పాత్ర పడిందని చెప్పొచ్చు. జీవా క్యామియోలో ఓకే అనిపించాడు. ప్రియమణి.. కిషోర్ ఉన్న కాసేపు ఆకట్టుకున్నారు. జడ్జి పాత్రలో రావు రమేష్ ఓకే. నాజర్.. రాధిక శరత్ కుమార్. మురళీ శర్మ... ఇలా చాలామంది పేరున్న నటులే ఉన్నప్పటికీ.. వారి స్థాయికి తగ్గ పాత్రలు దక్కలేదు.

**సాంకేతిక వర్గం:** ఎస్.వరలక్ష్మిలో సాంకేతిక నిపుణుల పనితనం ఆకట్టుకుంటుంది. తమన్ సినిమాలో ఉన్న భావోద్వేగాలకు తగ్గట్లు హృద్యమైన బీజీఎం అందించాడు. కొన్ని సీన్లలో స్కోర్ గుండెల్ని మెలిపెడుతుంది. అతను కంపోజ్ చేసిన పాట కూడా బాగుంది. మెడ్విన్ సాకే ఛాయాగ్రహణం కూడా ఆకట్టుకుంటుంది. మిగతా సాంకేతిక నిపుణుల పనితనం కూడా బాగుంది. సినిమాను మంచి క్వాలిటీతో తీశారు. సాయిమాధవ్ బుర్రా ఆలోచనే రేకెత్తించే కథే రాసినా.. అందులో కొత్తదనం లేదు. దర్శకురాలిగా వరలక్ష్మి టేకింగ్ ఓకే కానీ.. ఈ కథను ఎలివేట్ చేసే కథనాన్ని ఆమె జోడించలేకపోయింది. ఆమెకు క్రాఫ్ట్ మీద ఉన్న పట్టు కొన్ని చోట్ల కనిపిస్తుంది కానీ... ద్వితీయార్థంలో రొటీన్ రివెంజ్ డ్రామాను దాటి ఆమె ఏమీ చేయలేకపోయింది. సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలన్న ప్రయత్నం వరకు మెచ్చుకోవచ్చు కానీ.. మెప్పించే సినిమా మాత్రం తీయలేకపోయింది వరలక్ష్మి.

**చివరగా: ఎస్.సరస్వతి... బరువు ఎక్కువైంది**

**రేటింగ్ - 2.25/5**

# విజయ్ ఫ్యామిలీ లైఫ్.. అభిమాని మోకాళ్ల యాత్ర నిజమేనా



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ వ్యక్తిగత జీవితం ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలకు దారితీసిన సంగతి తెలిసిందే. విడాకులు కావాలంటూ ఆయన భార్య సంగీత చెంగల్పట్టు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఆ పిటిషన్ లో పలు ఆరోపణలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఓ నటితో వివాహేతర సంబంధం ఉన్నట్లు ఆరోపించిందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో ఇప్పుడు మరో వీడియో సోషల్ మీడియాలో ఫుల్ గా వైరల్ గా మారింది. అందులో ఒక వ్యక్తి చేతిలో విజయ్, సంగీత దంపతులు కలిసి దిగిన ఓ పాత ఫొటో పట్టుకుని మోకాళ్లపై నడుస్తూ కనిపిస్తున్నాడు. అతడి పక్కనే ఒక మహిళ కూడా నడుస్తూ సహాయం చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ఆ దృశ్యాలు ప్రస్తుతం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ాశ్రీంశీ =ముఃు - వ్యక్తిగతంగానే కాదు వృత్తిగతంగానూ రియలైజేషన్! ాుఅజవతీఅంవఏవత్ సమాచారం ప్రకారం.. మోకాళ్లపై నడుస్తున్న వ్యక్తి పేరు విశ్వ అని, పక్కన కనిపిస్తున్న మహిళ ఆయన భార్య మీనాక్షి అని చెబుతున్నారు. ఆ దంపతులు విజయ్ కు పెద్ద అభిమానులని తెలుస్తోంది. తమ అభిమాన హీరో కుటుంబ జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నారని సమాచారం. మోకాళ్లపై నడుస్తూ ప్రార్థనలు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ఇప్పుడు ప్రచారం జరుగుతోంది. ఆ వీడియో వైరల్ కావడంతో అనేక మంది నెటిజన్లు ఇప్పుడు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు అభిమానుల ప్రేమకు ఇది నిదర్శనమని చెబుతుండగా, మరికొందరు మాత్రం సెలబ్రిటీల కోసం ఇలాంటి పనులు చేయడం అవసరమా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంకొందరు మాత్రం ఇది నిజంగా అభిమానుల డెడికేషన్ ను చూపుతుందని అభిప్రాయపడుతున్నారు. ‘ప్రేమకు థ్యాంక్స్’.. త్రిషను చూసి ఫిదా అవ్వాల్సిందేనా? అదే సమయంలో విజయ్, సంగీత దంపతుల మధ్య విభేదాలు ఉన్నాయా అన్న అంశం కూడా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. విడాకుల పిటిషన్ దాఖలు చేశారనే వార్తలు ఇప్పటికే రావడంతో ఆ వీడియో మరింత వైరల్ అవుతోంది. అభిమానులు తమ హీరో కుటుంబ జీవితం సవ్యంగా ఉండాలని కోరుకుంటూ ఇలా ప్రార్థనలు చేస్తున్నారని పలువురు నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఆ రెండు అంశాలపై కూడా అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. చెంగల్పట్టు కోర్టులో సంగీత ఏమని పిటిషన్ చేసింది? వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తున్న వారు నిజంగా మెకాళ్ల ప్రార్థనలు చేస్తున్నారా? అనే విషయాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఏదేమైనా విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు, అలాగే అభిమానులు చేసిన ప్రత్యేక ప్రార్థనల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చకు

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com